

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE : 1984

చైతన్య కాలేజ్

Cell: 93908 22625

ONE SITTING (For Discontinued)

B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS



డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 25 Vol.No : 25 | సంచిక : 166 Issue No : 166 | ది.3-10-2026 Date : 3-10-2026 | శనివారం Saturday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/- |
|---|---|---|---|---|---|---|


# కరవు సీమను సిరులసీమగా మారుస్తాం

- ఉద్యానరంగ అభివృద్ధితో ఆర్థికాభివృద్ధి
- అగ్రికల్చర్ స్కూల్ ద్వారా వ్యవసాయ రంగంలో నైపుణ్యాలు పెంచుతాం
- కేంద్ర సాయంతో రాష్ట్రాభివృద్ధి-ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సహకారాన్ని మరువలేం
- గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన సభలో సీఎం చంద్రబాబు
- రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు శ్రీకారం
- రిలయెన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన
- గోదావరి-కావేరి నదుల అనుసంధానికి అనుమతివ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించమని సీఎంను కోరిన అనంత్ అంబానీ
- అనంత్ అంబానీ ఏపీ ముద్దుబిడ్డ అంటూ ముఖ్యమంత్రి ఆలింగనం

**మదనపల్లెలో రెండు బృహత్తర ప్రాజెక్టులకు అంకురార్పణ చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**









**మదనపల్లె,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** కరవుసీమగా పేరున్న రాయలసీమను సిరుల సీమగా మారుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో కూటమిని గెలిపించిన మరుక్షణం నుంచి ప్రజలకు మేలు చేయాలనే తలంపుతో ఉన్నామని... దాంట్లో భాగంగానే రాయలసీమలోని ఎనిమిది జిల్లాలు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఉద్యాన రైతులకు మేలు చేసేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం గ్లోబల్ హార్టికల్చర్ హబ్-GHH, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్-ISAకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులతో మరో రూ.60 వేల కోట్లను సమీకరించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్మాగాంధీ ఆశయాన్ని సాకారం చేసే దిశగా రాయలసీమలో చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవుసీమను రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉద్యాన రంగం ప్రాథమిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ప్రస్తుతం సుమారు రూ.1.50 లక్షల కోట్ల జీవీఏ అందిస్తున్న ఈ రంగం ద్వారా మరో రూ.లక్ష కోట్ల జీవీఏను సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా 5,860 గ్రామాలను 201 క్లస్టర్లుగా అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 6 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించేలా ఈ ప్రాజెక్టులో కార్యాచరణ చేపట్టనున్నామన్నారు. రైతులకు ఉత్పత్తి నుంచి మార్కెటింగ్, ప్రాసెసింగ్, ఎగుమతుల వరకు సమగ్ర మద్దతు అందించడమే హార్టికల్చర్ హబ్ ప్రధాన ఉద్దేశమని సీఎం చంద్రబాబు చెప్పారు. పంటల స్థిరీకరణతో పాటు ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. యాపిల్, స్ట్రాబెరీ నుంచి అరటి, ఆవకాడో, కివీ, ఖర్జూరం వరకు వివిధ రకాల ఉద్యాన పంటలకు ప్రోత్సాహం అందించనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్, లాజిస్టిక్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాలను అభివృద్ధి చేసి రైతులకు మేలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సీడ్ టు షిప్‌మెంట్ వ్యవస్థల ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించేలా కార్యక్రమాలను అమలు చేయనున్నామని సీఎం వెల్లడించారు.

**సాగునీరందిస్తాం... బంగారం పండించండి..** సాగునీరు అందిస్తే రాయలసీమ ప్రజలు బంగారం పండిస్తారని, మార్కెటింగ్ ద్వారా సంపద సృష్టిస్తారని సీఎం పేర్కొన్నారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి తదితర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని, రూ.3,500 కోట్లతో హంద్రీ-నీవా కాలువను పూర్తి చేసి కుప్పం వరకు నీటిని తీసుకెళ్లామని చెప్పారు. వెలిగొండ మొదటి దశను పూర్తి చేసి మార్కాపురానికి, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని అందించామని వివరించారు. మరో రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్య ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం తెలిపారు. రాయలసీమలో హంద్రీ-నీవా, మడకశిర బ్రాంచ్ కెనాల్, మల్లెమడుగు, బాలాజీసాగర్, అప్పర్ పేరూరు తదితర ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగంలో సవాళ్లు పెరుగుతున్నాయని సీఎం అన్నారు. గోదావరిలో ఈ ఏడాది కూడా సుమారు 1,600 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందని, పట్టిసీమ ద్వారా పదేళ్లలో సుమారు 500 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు తరలించామని తెలిపారు. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమకు తరలించడం నదుల అనుసంధానం వల్లే సాధ్యమైందన్నారు. వచ్చే ఏడాది పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని సీఎం తెలిపారు. పవర్ గ్రిడ్, రోడ్ గ్రిడ్, డిజిటల్ కనెక్టివిటీ మాదిరిగా వాటర్ గ్రిడ్ అవసరమని చెప్పారు. గోదావరి నుంచి కావేరి వరకు నీటిని అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గోదావరి-కావేరి అనుసంధానంతో రాయలసీమ కరవు తీరడంతోపాటు... దక్షిణాదిలోని 4 రాష్ట్రాల మధ్య నెలకొనే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రిలయన్స్ సంస్థ సహకారంతో మదనపల్లెలో ఏర్పాటు కానున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయం, ఉద్యానవనం, ఆధునిక సాంకేతికత, పరిశోధన, కృత్రిమ మేధ వంటి రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేలా ఈ సంస్థను తీర్చిదిద్దనున్నట్టు వెల్లడించారు. ఐఐఎంలో మేనేజ్‌మెంట్ నిపుణులు, ఐఐటీలో సాంకేతిక నిపుణులు, ఐఎస్‌బీలో పారిశ్రామిక నైపుణ్యాలు అభివృద్ధి చెందినట్లే.. ఐఎస్‌ఏ ద్వారా వ్యవసాయ రంగంలో నాయకత్వ నైపుణ్యాలు కలిగిన నిపుణులను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి

- గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సమానత్వం, స్వచ్ఛత వంటి ఉన్నతమైన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన అపూర్వ సేవలను, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అనుసరించిన సత్యాగ్రహం, అహింసా మార్గాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో చైతన్యం నింపడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, మానవతా విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విలువలను చిన్ననాటి నుంచే పిల్లలకు, యువతకు పరిచయం చేసి, వాటిని ఆచరణలో పెట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా జీవనంలో నిజాయితీ, బాధ్యత, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. గాంధీజీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను సానుభూతితో, బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


**BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA**

OS. No:7 of 2026

Between:
Chilukuri Srinivasa Rao --------Plaintiff
And
Ummadi Narasimha Rao --------Respondent.

Defendant
Ummadi Narasimha Rao., S/o Anjahia.,aged about 75 years, R/o Road No.10 Pipula Road, Icon Apartment., Navarang tea Center., Vijayawada., N.T..R. District.,

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది అయివుండి ఎన్ని మార్లు దావా నోటీసులు పంపించి యున్నను సమన్లు అమలు జరగనందున పై కోర్టు వారు పై ప్రతివాదికి దావాలో సమన్లు అమలుజరుపుటకు పత్రికా ముఖముగా ప్రచురణ పంపించుట ద్వారా సమన్లు అమలు చేయవలెనని ఆదేశించి యున్నారు. కావున పైన తెలియజేసిన ప్రతివాది శ్రీ కోర్టు వారి ముందు హాజరు అవుటకు ది.14-10-2026 తేదికి వాయిదా వేసి వున్నారు.కావున పై ప్రతివాది వాయిదా తేదీన శ్రీ కోర్టుకు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమకు గల ఆక్షేపణలు కోర్టు వారికి తెలియ చేసుకొనగలందులకు లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడును. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రచురణ ప్రచురించటమైనది.

**శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో**
**వాయిదా తేది : 14-10-2026**

ఇట్లు
**షేక్ కరిముల్లా**
**ఎన్.ఆషా లత**
**షేక్ సమీర్ బడేమియా**
**షేక్ జాన్ బాషా**
**వై.భాను**
న్యాయవాదులు, నందిగామ
సెల్ : 9949119011



**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో**

OS.No.1376/23

Between:
Bank of Baroda, Rep by its Credit Officer, Eluru Road Branch, Vijayawada-2 --------Plaintiff
And
Ali power house Gym & Fitness, Rep by its Prop: Sri Shaik Muhammad Ali, S/o Shaik Nasar Hussain, R/o #C-2-25,Flat No. GF-5, Vambay Colony, Ajith Singh Nagar, Vijayawada-15 --------Defendant

పై నెంబరు దావా వాది బ్యాంక్ వారు మీపై పై కోర్టులో రూ.11,80,995/-కు మరియు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసిఉన్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్నా యెడల తెలుపుకొనే నిమిత్తము పై కోర్టు వారి యెదుట ది.04-11-2026వ తేది ఉదయం 10.30ని॥ మీరు స్వయంగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును. అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో**
**వాయిదా తేది : 04-11-2026**

ఇట్లు
**Dr. DHARA SATYANARAYANA**
**Advocate**
#36-12-13/3, Dr.Kiiaru Butchi Babu Street, Mogalrajpuram, Vijayawada-520 010
Cell No.94409 20435, 96525 69069

**విజయవాడ**
**ది.29-9-2026**



**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సివిల్ జడ్జి గారి (జూనియర్ డివిజన్) కోర్టులో**

OS.No.553/2023 IA No.51/2023

Between:
మాదల శివరామకృష్ణప్రసాద్ -----వాది/పిటీషనరు
And
తాబో జాన్ రాజారెడ్డి @ జాన్‌రాజ్ వగైరా -----ప్రతివాద్లు/రెస్పాండెంట్లు

To : D2/R2 :
నర్రా కృష్ణారెడ్డి S/o లేటు సుబ్బారెడ్డి D.No.4-32-569/1, Phase-II Allwyn colony, కూకట్‌పల్లి, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా.

D3/R3 :
నర్రా రాధాకృష్ణ రెడ్డి W/o కృష్ణారెడ్డి D.No.4-32-569/1, Phase-II Allwyn colony, కూకట్‌పల్లి, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా

వాది/పిటీషనరు పర్మనెంటు ఇంజక్షన్ నిమిత్తం మీపై దాఖలు చేయించిన పై నెంబరు దావా మరియు తాత్కాలిక ఇంజక్షన్ నిమిత్తం దాఖలు చేయించిన పై నెంబరు పిటీషను మీ హాజరు నిమిత్తం **28-10-2026వ** తేదికి వాయిదా అయివున్నది. కాబట్టి మీరు సదరు **28-10-2026వ** వాయిదా తేదిన పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనని యెడల సదరు దావా మరియు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
**ఎ.బాలాజీ**
వాది/పిటీషనరు తరపు న్యాయవాది
సెల్ : 98484 63889

**విజయవాడ**
**ది.26-9-2026**


## సత్యం, అహింసలే ఆయుధాలుగా జాతిపిత మహాత్మా గాంధీజీ

- పూజ్యబాపూజీ కలలు సాకారం - కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం.
- స్వచ్ఛతా కార్యక్రమాల్లో పౌరులు అందరూ ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**నూజివీడు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, చిన్న గాంధీ బొమ్మ సెంటరు, పెద్ద గాంధీ బొమ్మ సెంటరు, గాంధీనగరు ప్రాంతాల్లోని మహాత్మాగాంధీజీ విగ్రహాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అక్టోబరు 02 ఎంతో శుభదినం అని, మనమే కాకుండా దేశం వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతోమంది పండుగలా జరుపుకుంటారన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రపంచ అహింస దినోత్సవంగా అక్టోబరు 02ను ప్రకటించింది అంటే, వారి ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. పరిశుభ్రత కార్యక్రమాన్ని భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అమలకు ప్రత్యేక దృష్టి పెట్టారని, నామమాత్రంగా పాటించడం కాకుండా చిత్తశుద్ధితో పరిశుభ్రత కార్యక్రమాలను అమలు చెయ్యాలని పిలుపు నిచ్చారు. గాంధీజీ యువతను, నాయకులను ఉత్తేజపరుస్తూ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా ఉండాలని, దానిని అన్ని ప్రాంతాల్లో అమలకు కృషిచెయ్యాలన్నారు. దేశంకోసం మహాత్మాగాంధీ చేసిన సేవలు, పరిశుభ్రతపై ఆనాడే చెప్పారన్నారు. ప్రజలు అందరూ పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పరిశుభ్రత అనేది సమాజంలో ఒక వ్యవస్థగా అలవర్చుకోవాలని అన్నారు. అహింసా మార్గం ద్వారా ప్రపంచాన్ని ఎంత ప్రభావితం చేశారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. దేశవిదేశాల్లో కూడా గాంధీజీ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మనలోని ఆవేశాన్ని తగ్గించు కోవడానికి గాంధీజీ బాటలో నడవాల్సిన అవసరం చాలా ఉందని స్పష్టం చేశారు. గొప్ప నాయకులు దేశానికి ఎంతో సేవలు చేశారని మనమందరం ధన్యులం అని, స్వేచ్ఛావాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- ఛైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి జవహర్ నగర్ తొలి మేయర్ నివాళులు



**జవహర్ నగర్, అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జవహర్ నగర్ తొలి మేయర్ శ్రీమతి మేకల కావ్య సిఆర్పిఎఫ్ కాలనీలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ... మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జిల్లా నాయకులు అల్లూరి రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి,సుధాకర్, ఖాసిం, ఎల్లస్వామి, విక్రమ్, ఉద్యామకారులు, మరియు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, తథితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ సత్యం, అహింస మార్గాలను అలవర్చుకోవాలి....

- అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీ ఎం. సునీల్ కుమార్
- ఆర్థిక ప్రయోజనాల కోసం చేయని నేరాలను నెత్తికెత్తుకోవద్దు....
- జిల్లా కారాగారం లో ఖైదీలకు న్యాయమూర్తి హితవు



**విజయవాడ, అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా కారాగారంలో "ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ll అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి శ్రీ ఎం. సునీల్ కుమార్ గారు హాజరయ్యారు. ?ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో న్యాయమూర్తి ఎం. సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ... ఖైదీలలో నిజమైన పరివర్తన రావాలంటే గాంధీజీ బోధించిన సత్యం, అహింస సిద్ధాంతాలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. చట్ట వ్యతిరేక మార్గాలకు దూరంగా ఉంటూ, కేవలం ఆర్థిక లాభాల కోసం ఇతరులు చేసిన నేరాలను తమ నెత్తిపై వేసుకోవద్దని స్పష్టం చేశారు. జైలు జీవితాన్ని సత్ప్రవర్తన అలవర్చుకునే అవకాశంగా మార్చుకోవాలని, జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకుని పరిపూర్ణ వ్యక్తులుగా సమాజంలోకి అడుగుపెట్టాలని ఉదాహరణలతో వివరించారు. అనంతరం గౌరవ న్యాయమూర్తి కారాగార ప్రాంగణాన్ని సందర్శించి, అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని కారాగార పర్యవేక్షణాధికారి శ మహమ్మద్ ఇర్ఫాన్ ఘనంగా సత్కరించారు. సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైదీల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వివిధ క్రీడా, వ్యాసరచన తదితర పోటీలలో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లీగల్ అడ్వకేట్లు, సోషల్ వర్కర్లు, జిల్లా కారాగార వైద్యాధికారి డా. రోషన్ మియాన్, జైలర్లు ఎన్. గణేష్, సిహెచ్. వేణు, డిప్యూటీ జైలర్ బి. గోపయ్య నాయక్ మరియు కారాగార సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెడనలో గాంధీజీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ



**పెదన,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :**మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పెదన గాంధీ కాంప్లెక్స్ నందు పెదన పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో శుక్రవారం నాడు ఆయనకు నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు లింగాల సుధాకర రావు నాయకత్వం లో పార్టీ నాయకులు డా. అప్పారావు ఆకురాతి జనార్దన రావు,జన్యాల లీలా కృష్ణకే వి నాగభూషణం సిరివెళ్ల రామకృష్ణారెడ్డి చిత్రాల రమేష్,ఖాన్ పార్టీ కార్యకర్తలు సమక్షంలోమహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. స్వీట్ లు పంచి ఘనంగా జయంతి వేడుకలు జరిపినారు. డా. అప్పారావు మాట్లాడుతూ ఆయన ఆశయాలును ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని ప్రసంగించారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు...



**తిరువూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు, తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి నల్లగట్ల స్వామిదాస్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ జిల్లా మాజీ జెడ్పీ ఛైర్మన్ నల్లగట్ల సుధారాణి పార్టీ వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ , మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను, వారి ఆశయాలను స్మరించుకున్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహణ



**తిరువూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఈ రోజు, అనగా 02.10.2026న, తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ. కుమార్ అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో ఏ. కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాలను, దేశసేవకు అందించిన విశిష్ట కృషిని స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన లక్కీ గ్రాండ్ యాజమాన్యం



**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పుట్రెల రోడ్డులో లక్కీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. దేశ అభ్యుదయానికి దేశ ప్రగతికి జాతిపిత మహాత్మా గాంధీ బాటలు వేశారని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించడంలో మనందరి కృషి అవసరం అన్నారు.

## పింఛన్ పంపిణీలో తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామంలో తెలుగు యువత నాయకులు కందిమల్ల నాగేశ్వరరావు శ్రీహరి తాళ్లూరి శ్రీనివాస్ తదితరులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించారు.

## విస్సన్నపేట లయన్స్ రోగులకు ఫ్రూట్స్ పంపిణీ



**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పలు ఆసుపత్రులలో విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వాళ్ళు ఆసుపత్రులలో రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, సిజెడబ్ల్యుకే (జాన్) బాబు, కోశాధికారి జే అప్పారావు, వీర్ల కిరణ్ ముంగా జయరాజు డి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

● ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్ ● మైలవరం పట్టణంలో అఖిలపక్ష నేతలు నిరసన



**మైలవరం,అక్టోబర్ 2 (వార్తాప్రభ):** ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని అఖిలపక్షం కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ పార్టీల నేతలు డిమాండ్ చేశారు.గాంధీ జయంతి సందర్భంగా మైలవరం పట్టణంలోని నూజివీడు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి అఖిలపక్ష నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి ఆంజనేయులు,సిపిఐ పార్టీ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత ఎన్నిక వ్యవస్థ స్వతంత్ర తను విశ్వ నియతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ప్రస్తుత కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.ఓటర్ల జాబితా నుండి లక్షలాది ఓట్ల తొలగింపు ఈవీఎం లపై వచ్చిన అనుమా నాలపై స్పష్టత ఇవ్వడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రసాదించిన స్వతంత్ర సంస్థ సిఇసి పదవిలో కొనసాగడానికి నైతిక అర్హత కోల్పోయిన ప్రధాన ఎన్నికల కమిషన్ తక్షణమే రాజీనామా చేయాలి డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు సూచించిన విధంగా ప్రధాని, ప్రతిపక్ష నేత,ప్రధాన న్యాయమూర్తి కమిటీ ద్వారా కొత్త సీఈసీ ని నిష్పక్షపాతంగా నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రెడ్డిగూడెం నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, మైలవరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.వెంకట్రావు, సిపిఎం నాయకులు వుయ్యూరు కృష్ణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు శీలం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు, బ్లాక్ వన్ అధ్యక్షులు దోనేపాటి గిరిధర్ కుమార్, బీసీ సెల్ నాయకులు మసనం సుధాకర్, సీనియర్ నాయకులు గొడవర్తి వెంకటే శ్వరరావు,దూరు రవి కిరణ్,యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ తోటపల్లి రవికుమార్ మైలవరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం (అక్టోబర్ 2) దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కె ఎమ్ ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ వైభవ్ జ్యువలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలదండలు వేసి పూజలు చేసి నివాళులర్పించారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన జాతిపిత మహాత్మా గాంధీ సేవలను స్మరించుకున్నారు. అనంతరం కోనేరు ఓపెన్ జిమ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుక్కడపు ప్రసాదరావు, జీవి గురునాధరావు, గంధం సత్య శ్రీ హనుమంతరావు, కే బద్రీనాథ్, ఏ శివ బాజీ, నాగు బండి గిరిధర్, లెక్చరర్ కె.వి నాగేశ్వరరావు, కే హీరా బాబు, చైతన్య శ్రీనివాసరావు, ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు కాంట్రాక్టర్ లలితా రామకృష్ణ,ఏపీవో రామారావు టి ఏ దాస్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటాలకు ఎంపీడీవో సిహెచ్ చిన్న చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్ రామ మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను గుర్తుచేసుకుంటూ గాంధీజీ సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్ కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరమణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

● గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు ● జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు చల్లపల్లి కార్యదర్శి కైవశం.





**అవనిగడ్డ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జయంతి వేడుకలు అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, పలు ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి.స్థానిక సంస్థల కార్యాలయాల్లో ప్రత్యేక అధికారాలు మహాత్ముని చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.చల్లపల్లిలోని గాంధీ విగ్రహాలకు టిడిపి ఇన్చార్జి విక్కుర్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్ లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు.

**గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేక అధికారుల అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.

**చల్లపల్లి కార్యదర్శి మాధవేంద్రరావుకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు..** కృష్ణా జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు -2026 ను చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పివి మాధవేంద్రరావు దక్కించుకున్నారు. మచిలీపట్నం జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతులమీదుగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ,డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ,స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి తదితరుల సమక్షంలో అందుకున్నారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కైవశం చేసుకున్న మాధవేంద్ర రావును పలువురు అధికార అనధికార ప్రముఖులు అభినందించారు.

# స్పందనలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

● స్పందన లో దివ్యాంగులకు అందిస్తున్న దివ్యమైన సేవలకు అభినందనలు



**గన్నవరం,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** దావాజిగూడెంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ (అమరావతి) ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. రవికుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని అన్నారు. స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగులకు ఉచితంగా విద్య, వైద్యం, రవాణా, భోజన సదుపాయాలు కల్పిస్తూ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. మానవత్వం, సామాజిక బాధ్యతతో దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ఆశయం ఎంతో గొప్పదని ప్రశంసించారు. నేటి యువతకు వెంకట్ సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో స్పందన కేంద్రానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ అన్నారు. అనంతరం స్పందన కేంద్రంలోని విద్యార్థులకు నిత్యావసర వస్తువులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్వోదయ మండల్ అమరావతి వైస్ ప్రెసిడెంట్ వి. లత, కార్యదర్శి జి. దాసు, ఎం. రాజేంద్రప్రసాద్, ఎం. చంద్రశేఖర్ మాస్టర్, జింక లలిత, జి. సీత, అడపా ఉమామహేశ్వరి, హైకోర్టు అడ్వకేట్ రమేష్, కృష్ణారెడ్డి, రాములు , హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కార్యదర్శి రజిత వెంకట్, స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ బజార్ అన్న సమారాధన



**కాకినాడ, అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** కాకినాడ మెయిన్ రోడ్లో ఉన్న సూపర్ బజార్లో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని ఈ 29వ వార్షికోత్సవ అన్న సమారాధన కార్యక్రమాన్ని సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కుమారుడు మోహన్ వర్మ హాజరయ్యారు. సూపర్ బజార్ పేరు ప్రఖ్యాతలు గడించిందని అంతా కలిసి దాని అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నిత్యవసర వస్తువులు అందించి మన్ననలను పొందాలని సూచించారు. చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. వినియోగదారుల ప్రయోజనాలకే తాము ఆసక్తి చూపుతా మన్నారు. ఎంతో ముందు జాతిపిత గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలివెల రవి అనంత కుమార్, జనసేన నాయకులు నల్లం శ్రీనివాస్, పిల్లారిశెట్టి రాజేశ్వరి, దుగ్గన బాబ్జి, సత్యనారాయణ, ఆనంద్, సీఈవో వి శివాజీ గణేష్, ఓలేటి రత్నసాగు పి సత్యనారాయణ, మన్నే నాగేశ్వరరావు సూపర్ బజార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి బాపూజీ



**కోడూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** మన దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి బాపూజీ చూపిన శాంతి, సహన, సత్య మార్గంలో పయనిద్దామని, నియోజకవర్గ జనసేన నాయకులు మండల వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం జాతిపిత జయంతి సందర్భంగా కోడూరు నరసింహపురం రోడ్డు నందు గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. గాంధీజీ కలలుగన్న సమానత్వం, గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వచ్ఛత సాధించి,ఆ మహాత్ముని ఆశయాల సాకారానికి కృషి చేయాలన్నారు. ఆర్యవైశ్య ప్రముఖులు బూరగడ్డ హరినాథ్ బాబు, జూపూడి సుభాష్ చంద్రబోస్, జనసేన నాయకులు, మర్రె గంగయ్య, కోట రాంబాబు, బచ్చు వెంకటేష్, పూత బోయిన కరుణ కుమార్, ఉల్లి శేషగిరిరావు, కాగిత రామారావు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి సంబరాలు



**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల వైయస్సార్ సిపి కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి వైఎస్ఆర్ విగ్రహానికి సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల అధ్యక్షులు ఓలేటి దుర్గారావు , పట్టణ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు , ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శిరసాని లాయర్ ప్రకాష్ మాజీ ఎంపీపీ గద్దల మల్లయ్య , దేశి రెడ్డి ప్రకాష్ రెడ్డి , ముంగ జయరాజు , పల్లెపాశీ లక్ష్మయ్య ఎస్.కె దస్తగిరి , రెడ్డి నటరాజ్ , కుక్కడపు వీరబాబు , కోట శ్రీనివాసరావు , రామవరపు శ్రీనివాసరావు , శీలం. శ్రీను , మోతే మోహన రావు , పెండెం సత్యనారాయణ , పెండెం విక్రమ్ , సానం సతీష్ , ఎస్.కె భాష సానం నాని , అబ్బినేని హరి , బోనం మహేశ్వర రావు , రంగా మల్లికార్జున రావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పూలమాలలతో నివాళి.. సేవతో స్ఫూర్తి





**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుత మార్గంలో పోరాడిన మహాత్మా గాంధీజీకి సేవా కార్యక్రమాల ద్వారా హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గాంధీజీ చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు, సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదిత్య బధిరుల పాఠశాల విద్యార్థులకు బెల్లంకొండ సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు కిరణ్, రఘుచరణ్ సహకారంతో రూ.13 వేల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి మత్తి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కలపాల రంగారావు, అక్కినేని శ్రీనివాస పణీంద్ర, నండూరి శర్మ, మేడికొండ బుచ్చిబాపయ్య, వీరమాచినేని నాగయ్య, మాకినేని శ్రీనివాసరావు, చలసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి...



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు . గ్రామంలో ఉన్న పెద్ది వారి వీధిలో గాంధీ విగ్రహానికి శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు,మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు మెంబర్ గుగులోతు రమేష్ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు స్కూల్ చైర్మన్ కంచిపోగు పుల్లారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు ముసిబోయిన కృష్ణ మాజీ గ్రామ తెదేపా అధ్యక్షులు నల్లపనేని కొండ . తెదేపా నాయకులు కంభం చిరంజీవి గజ్జి శివ బాడీస చిన్న మెరయ్య కంచి పోగు రవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## దుర్గావాహిని మాతృశక్తి ప్రాంత సమావేశం



**విజయవాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** విశ్వ హిందూపరిషత్ దుర్గావాహిని మాతృశక్తి ప్రాంత సమావేశం విజయవాడ ప్రాంత కార్యాలయంలో శుక్రవారం జరిగింది.ప్రస్తుతం సమాజం లో యువతులు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గములు పై చర్చ జరిగింది. అలాగే రాబోవు కాలంలో చేపట్టబోయే కార్యాచరణ గురించి సుదీర్ఘం గా చర్చించారు. వక్తలు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో సుబ్బరాజు శ్రీనివాస రెడ్డి ఫల్గుణరావు రామకృష్ణ మాతృ శక్తి ప్రాంత సంయోజక టి సునీత దుర్గావాహిని ప్రాంత సంయోజిక శోభారాణి దుర్గావాహిని బంటుమిల్లి ప్రఖండ అధ్యక్షురాలు జన్యావులు ఝాన్సీ ఇంకా అన్ని జిల్లాల ప్రముఖులు ప్రఖండ ప్రముఖులు పాల్గొన్నారు.

## “జై జవాన్ జై కిసాన్” నినాదంతో.....

### దేశ రక్షణ, రైతు ప్రాధాన్యత తెలిపిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళి





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మక్తా మహబూబ్‌పేట్ డివిజన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుండె గణేష్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు జాజెరావు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించారని పేర్కొన్నారు.శాస్త్రిజీ నిరాడంబరత,నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని, ‘జై జవాన్--జై కిసాన్’ నినాదంతో దేశ రక్షణ,రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు.వారి ఆశయాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, రమణారెడ్డి, రెడ్డమ్మ,శివకృష్ణ, సోనుకుమార్ యాదవ్, శ్రీధర్, రాము, చిన్న, భవానీ శంకర్, నాగులన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, అహింస మహాత్మా గాంధీ బోధనలు నేటికీ ఆచరణీయం.

### -పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్‌లోని పీజేఆర్ స్టేడియంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్య పోరాటం సాగించిన మహాత్మాగాంధీ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు.యువత సత్యం, అహింస, శాంతి మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి నేత కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో “సేవా సంకల్ప్ అభియాన్ 2026”





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ)**:సేవా సంకల్ప్ అభియాన్--2026లో భాగంగా గాంధీ జయంతి సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ గ్రామంలోని శివాలయంలో పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సజ్జ కోటేశ్వరరావు, శ్రీధర్‌రావు, ఆళ్ల వరప్రసాద్, జగన్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సుభాష్‌గౌడ్, నాగేష్, హర్షిత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కీసర, నాగారం, అక్టోబర్ 02(వార్తా ప్రభ):**మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, బాపూజీ నగర్‌లో మరియు సత్యనారాయణ కాలనీలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.అనంతరం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యాగ్రహం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గాంధీజీ ఆశయాలు నేటికి సమాజానికి మార్గదర్శకంగా పేర్కొన్నారు.మరియు దేశ సేవా స్ఫూర్తిని స్మరించుకున్నారు.

## “అనురాగ్” లో ఘనంగా గాంధీ జయంతోత్సవం





**కాప్రా, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యల్లారెడ్డి గూడ యందు కల “అనురాగ్” మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల యందు గాంధీ జయంతి సందర్భముగా వారి సామర్థ్యాల కు అనుగుణంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమమునకు పిల్లల కోసం ఈవెంట్ హాల్ ను స్టేజి ను తెలుపు, కాషాయం మరియు ఆకుపచ్చ రంగులతో ఏర్పాటు చేసారు. మధ్యలో గాంధీ పటమును ఉంచి పూల మాలతో అలంకరించారు. ముందు రోజు పిల్లలచే తయారు చేయించిన చరక డ్రాయింగ్ లు, చేతి ముద్రలు, చార్ట్ లు మరియు కంటి అద్దాలను ముచ్చటగా ఒక బల్ల నందు ప్రదర్శించారు. దీని వలన పిల్లలలో విశ్వాసాన్ని నింపడానికి ఉపయోగ పడును. మరియు శాంతి, అహింస, సత్యం అను పేపర్ కటింగ్ మరియు శాంతికి చిహ్నమైన తెల్లటి పావురముల బొమ్మలను అతికించిన కలర్ పేపర్ లను ప్రదర్శించారు. అందరు కలిసి 4 సర్కిల్స్ గా ఏర్పడి రఘుపతి రాఘవ రాజారామ్ పాటను ప్లే చేస్తూ పిల్లలు లయ బద్దంగా చప్పట్లు కొడుతూ ఆనందించారు. తరువాత మమత విద్యార్థిని ఈ సందర్భముగా గాంధీజి ని గురించి చదివి వినిపించారు. గాంధీజి వేష ధారణతో ఒకేషనల్ పిల్లలు తెల్లటి ధోవతి, కళ్లద్దాలు చేతిలో కర్రను ధరించి నమస్తే చెప్పడము మరియు చేతి కర్రతో నడవడము చేయడమైనది. చివరగా అందరికి పులిహోర మరియు రవ్వ కేసరి పంచడము జరిగినది.

## మతసామరస్యానికి విఘాతం కలిగిస్తున్న బీజేపీ విధానాలు.

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి. మానుకోట జిల్లాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..**







**మహబూబాబాద్ జిల్లా కురవి/తొర్రూరు/ అక్టోబర్ 02 (వార్తాప్రభ):** కేంద్రంలోని బిజెపి పాలన విధానాలు దేశంలో మతసామరస్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ఆరోపించారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ అంటేనే మతసామరస్యానికి, పరమత సహనానికి ప్రతీక అని, అలా కోరుకున్నందుకే ఆర్‌ఎస్‌ఎస్ తుపాకి గుల్లకు బలి కావాల్సి వచ్చిందని గాంధీని కాల్చిన గాడ్సేలే దేశభక్తులని, వారే మాకు స్ఫూర్తి అనే నిస్సిగ్గుగా కేంద్రంలో పాలన చేస్తున్న పార్టీ చెబుతూ మెజారిటీ వాద రాజకీయాలతో మైనార్టీలకు తావు లేకుండా చేసే ప్రయత్నాలు ఈ దేశంలో పెద్ద ఎత్తున మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని వాటిని నివారించడానికి గాందేయ వాదులు, ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై భారతీయ సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడడానికి గాంధీజీ స్ఫూర్తితో ఉద్యమించాలని అదే మహాత్మునికి మనం అందించే ఘన నివాళులు అని అన్నారు.

**గాంధీ అనుసరించిన అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి..**భారత జాతిపిత మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా శాంతి మార్గాన్ని ఎంచుకొని ప్రతి ఒక్కరూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తొర్రూరు లైన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, తొర్రూరు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుర్ణపు రాంనర్సయ్య, చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సుంకరనేని నాగవాణి లు అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గాంధీ సర్కిల్లో గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు లైన్స్ క్లబ్ పూర్వ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో.....**జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన పుష్పాంజలి ఘటించారు. అనంతరం మచ్చ సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమపర్చిన పోరాటంలో జరిగిన యుద్ధాలలో భారతీయులు ఎంతోమంది అసువులు బాసారని,, ఇలాగే పోరాటాలు, కొట్లాటలతో దేనిని సాధించలేమని ఆలోచించి మహాత్మా గాంధీ శాంతియుత మార్గంలో పయనిస్తేనే స్వాతంత్రం సిద్ధిస్తుందని ఆనాటి నాయకులతో ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ తదితర శాంతియుత నిరసన లతో గాంధీజీ చేపట్టిన శాంతియుత మార్గమే బ్రిటీషుల క్రూరత్వాన్ని కూడా కరిగించి స్వాతంత్రం అందించేలా గాంధీజీ చేసిన కృషి ఎనలేనిదని గాంధీజీ ఎంచుకున్న అహింస మార్గం వల్లనే స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. నేటి యువత ప్రజలందరూ గాంధీజీ చూపిన అహింస మార్గంలోనే పయనించి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.

## బాపు ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి ఘన నివాళి

### న్యూఢిల్లీలో నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకుడు కుంట సిద్ధిరాములు

### గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ



**న్యూఢిల్లీ అక్టోబర్ 2, (వార్తాప్రభ)** : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని బాపు ఘాట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుంట సిద్ధిరాములు ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుంట సిద్ధిరాములు మాట్లాడారు. స్వతంత్ర భారత దేశ నిర్మాణం కోసం అహింసా మార్గంలో పోరాటం సాగించి, తన సర్వస్వాన్ని దేశ సమగ్రత కోసం త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, సమసమాజ స్థాపన సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. బాపు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, ఆయన కలలుగన్న సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీ మార్గంలో నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతానని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అక్కడ నిర్వహించిన జయంతి వేడుకల్లో పలువురితో కలిసి పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటీ స్థలంలో చెట్టు నరికివేత

- విచారణ చేపట్టిన అటవీ అధికారులు
- అనుమతి లేకుండా పచ్చని చెట్టును కొట్టేసిన వ్యక్తి
- వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక







**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 2, (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట పరిధిలోని మక్దూమ్ నగర్ వద్ద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌ఎంటీ ఖాళీ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఒక చెట్టును నరికివేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా సూరజ్ అనే వ్యక్తి పచ్చని చెట్టును నరికివేశాడు.

**పర్యావరణ పరిరక్షణ చట్టాల ఉల్లంఘన** ఈ అక్రమ నరికివేతపై స్థానికుల ద్వారా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న పచ్చని వృక్షాలను అనుమతి లేకుండా కొట్టివేయడం వాల్టా (తెలంగాణ నీరు, భూమి, చెట్ల పరిరక్షణ చట్టం) నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా చెట్లను తొలగించే వారిపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

**బాధ్యులపై చట్టపరమైన చర్యలు**చెట్టును నరికివేసిన సూరజ్ అనే వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి, వాల్టా చట్టం ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. పర్యావరణానికి హాని కలిగిస్తూ ఎవరైనా అక్రమంగా చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఘనంగా గాంధీ-శాస్త్రి జయంతి వేడుకలు.

### దేశ సేవలో మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

### స్వాతంత్ర్య సమరంలో గాంధీ, శాస్త్రిల సేవలను కొనియాడిన బీజేపీ నాయకులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 2(వార్తా ప్రభ):**జాతిపిత మహాత్మా గాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు కూకట్‌పల్లి 249వ డివిజన్ బీజేపీ క్యాంప్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పి. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ర దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కృష్ణప్రియ చక్రవర్తి, డివిజన్ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, వినయ్ కుమార్, పనింద్ర శర్మ, రామకృష్ణ చారి, ప్రశాంత రావు, శేఖర్ రావు, కొడిచెర్ల రాఘవేందర్, కొమ్ము ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## గాంధీజీ ఆశయాలే... యువతకు స్ఫూర్తి.

- శాంతి బాటలో పయనిద్దాం.. అభివృద్ధిలో ముందుకెళదాం.
- ఘనంగా పాపయ్య నగర్ కాలనీలో గాంధీ జయంతి వేడుకలు.
- పాల్గొన్న మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్, అక్టోబర్ 02(వార్త ప్రభ):** గాంధీజీ ఆశయాలే యువతకు స్ఫూర్తి అని... శాంతి బాటలో పయనించి అభివృద్ధిలో ముందుకెలదామని జవహర్ నగర్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస గుప్తాలు పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ మూడవ డివిజన్ పాపయ్య నగర్ కాలనీలో, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తాలు హాజరై మాట్లాడుతూ” అహింస బలహీనుల బలహీనత కాదని అది అత్యంత ధైర్యవంతుల ఆయుధమన్నారు”. ప్రతి ఒక్కరూ గాంధీజీ స్ఫూర్తి మాటలు గుర్తుకు చేసుకోవాలని తెలిపారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యమే మిన్న, అని కన్నుకు కన్ను అయితే ప్రపంచమంతా అంధకారమే అవుతుందన్నారు. ఆలోచనలు మాటలు ఒకేలా ఉన్నప్పుడే నిజమైన ఆనందం లభిస్తుందని ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకున్న మార్పు నీతోటే మొదలవ్వాలని తెలిపారు. మేధావులు మాట్లాడతారు అదే మూర్ఖులు అయితే వాదిస్తారు. ఆయుధం పడితే జరిగేది రెండే అని అవి దుష్టశక్తుల మధ్య యుద్ధమే అని ఎవరికైనా సహాయం చేస్తే మరిచిపో అని ఇతరుల సహాయం పొందితే జీవితాంతం గుర్తుంచుకో అనే గాంధీజీ దివ్యమైన సూక్తులు నేటి తరానికి ఆదర్శమన్నారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వేణు, పల్లపు రవి, కాలనీవాసులు శ్రీమాన్, నర్సింగ్, బాలు, భారతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.....

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతోత్సవం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ)**:మాదాపూర్ స్వాతి హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ,లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు.గాంధీ విగ్రహానికి,శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సత్యం, అహింసతో గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారని, పరిశుభ్రత, గ్రామ స్వరాజ్యం,సామాజిక సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. శాస్త్రిజీ నీతి, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని, ‘జై జవాన్--జై కిసాన్’ నినాదంతో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారని పేర్కొన్నారు.యువత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రిక, అధ్యాపకులు, విద్యార్థులు, అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, జి.వి.రావు, సత్యనారాయణ, నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, శాంతి, అహింస మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ - బలరాం యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ)**:శ్రీరామ్‌నగర్ కాలనీ ఏ బ్లాక్‌లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథి బలరాం యాదవ్‌తో పాటు కాలనీవాసులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బలరాం యాదవ్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాలను గాంధీజీ ప్రపంచానికి చాటారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజమౌళిరావు, సోమయ్య, వెంకటేశ్వర్లు, దామోదర్‌రావు, వెంకటయ్య, నగేష్, మాలకొండయ్య, రవీందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ఈరన్న, మహమ్మద్, నాగరాజు, అశోక్, కేదార్, సాయి, సత్యనారాయణ, ప్రేమ్, సాయిచరణ్, బిట్టు, తరుణ్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## స్థానిక పోరులో 'అనంత' రాజకీయాలు..!

స్థానిక ఎన్నికల విషయంలో అనంతపురం జిల్లాలో కూటమి పార్టీలు.. ముఖ్యంగా టీడీపీలోనే.. పెద్ద ఎత్తున రాజకీ యాలు సాగుతున్నాయి. ముఖ్యంగా ఈ దఫా రిజర్వేషన్ ఇంకా ఖరారు కాలేదు. వాస్తవానికి అనంపురం కార్పొరేషన్ ను ఎప్పుడూ జనరల్‌కు కేటాయిస్తున్నారు. అయితే.. జిల్లాలో మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఈ దఫా మహిళలకు అందునా బీసీలకు కేటాయించే అవకాశం ఉందని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. అయితే.. దీనిని వ్యతిరేకిస్తూ.. ఆర్యవైశ్యులు కూడా తమకు కేటాయించాలని పట్టుబడుతున్నారు. . ఇక, అనంత కార్పొరేషన్ పరిధిలో స్థానికంగా తమ బలం ఎక్కువగా ఉందని చెబుతున్న వర్గాలు కూడా పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను గమనిస్తే.. మునిసిపల్ ఎన్నికల్లో.. తొలిసారి బీసీ వర్గానికి చెందిన పరశురాంకు మేయర్ పోస్టు ఇచ్చారు. ఆ తర్వాత.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన స్వరూప మహిళా కోటాలో దక్కించుకున్నారు. ఇవి రెండు కూడా.. టీడీపీ పాలనా కాలంలోనే జరిగాయి. బీసీలు, కమ్మల డిమాండ్‌ను అప్పట్లో నెరవేర్చారు.వైసీపీ వచ్చిన తర్వాత.. ఈ స్థానం జనరల్ అయినప్పటికీ.. మైనారిటీ ముస్లిం ఓటు బ్యాంకును సొంతం చేసుకునేక్రమంలో వసీంకు మేయర్ పోస్టును కట్టబెట్టారు. అయితే.. ఆయన వల్ల పార్టీకి ఒరిగిందేటన్నది వైసీపీలో అప్పట్లోనే చర్చకు దారితీసింది. ఇక, ఇప్పుడు తమకు కేటాయించాలని ఆర్య వైశ్యులు కోరుతున్నారు. ఇప్పటి వరకు కమ్మ, బీసీ, మైనారిటీలకు ఇచ్చారని.. కాబట్టి బలం ఎక్కువగా ఉన్న తమకు ఇప్పుడు మేయర్ పోస్టును ఇవ్వాలని టీడీపీకి అనుకూలంగా ఉన్న వైశ్య సామాజిక వర్గం పట్టుబడుతోంది. తమకు కూడా అవకాశం ఇవ్వాలని బలిజ సామాజిక వర్గం(కాపుల్లో మరో వర్గం) పట్టుబడుతోంది. జనసేన పార్టీకి అనుకూలంగా ఉన్న ఈ వర్గం.. రిజర్వేషన్తో సంబంధం లేకుండా తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతోంది. అనంతపురంలో బలిజ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నప్పటికీ.. తమకు ప్రాధాన్యం దక్కడం లేదని ఈ వర్గం అంటోంది. దీంతో మేయర్ పీఠంపై ఆశలు పెట్టుకుంది. ఇక, మరోవైపు టీడీపీ ఆర్యవైశ్య నాయకులు తాజాగా మీటింగులు పెట్టుకుని.. తమ డిమాండ్లపై ఏకాభిప్రాయం సాధించారు. త్వరలోనే పార్టీ అధినేతను కలిసి.. తమ డిమాండ్‌ను వినిపించనున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** భవానిపురం, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి పాల్గొని మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించి సమాజాభివృద్ధి కృషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.మాజీ కార్పొరేటర్ అలుగుండ్ల సుబ్బారెడ్డి, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఇన్చార్జ్ దుర్భేసుల హుస్సేన్ , శ్రీ దినావాహి వారి సత్రం పాలక మండలి చైర్మన్ పైలా నరసింహారావు, పాలక మండలి సభ్యులు పోతిన జ్యోతి, జీ పీ నాయుడు, లక్ష్మీ ప్రసన్న, దూండీ సాయి శ్రీనివాస్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## .పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, గుడివాడ నరేంద్ర రాఘవ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ , కూటమి నేతలు అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు, కూటమి నాయకులు , వీర మహిళలతో కలిసి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు.రూ 41,46,827 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను 70 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.జనసేన నేతలు తిరుపతి అనూష, బొమ్ము గోవింద లక్ష్మీ,బోల్లేపల్లి కోటేశ్వరరావు ,తమ్మిన లీల కరుణాకర్, పులిచేరి రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బెవర జోగేశ్వరరావు , ప్రభు చరణ్, మన్నెం నారాయణ, బీజేపీ నేతలు వెలుమూరి అయ్యప్ప, విస్సం శెట్టి శ్రీనివాసరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# విమాన ప్రమాదంలో 174 మంది ప్రాణాలు కాపాడిన పైలెట్ స్మిత్ మచ్చర్ కి వందనాలు

### అయన త్వరగా కోలుకోవాలని పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న ప్రత్యేక పూజలు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి )**విజయవాడ విమాన ప్రయాణంలో అప్రమత్తతతో వ్యవహరించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలెట్ స్మిత్ మచ్చర్ కి వందనాలు అంటూ అయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుతూ విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ఘాట్ రోడ్డు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కొబ్బరికాయలు కొట్టి, పైలెట్ స్మిత్ మచ్చర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థించారు.ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ధైర్యసాహసాలతో వ్యవహరించిన పైలెట్ స్మిత్ మచ్చర్ సేవలను ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న అభినందించారు. ఆయనకు అమ్మవారి ఆశీస్సులు లభించి, త్వరగా ఆరోగ్యవంతులై కుటుంబ సభ్యుల మధ్యకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చంటి, పత్తి నాగేశ్వరరావు, యేదుపాటి రామయ్య, దనేకుల సుబ్బారావు, సాదరబోయిన ఏడుకొండలు, సుబ్బయ్య ,గుర్రంకొండ, శివ శర్మ, అజీస్, గంగాధర్ రెడ్డి, ఈగల్ సాంబ, వడ్డాది రమణ, సురభి బాలు, బొడ్డుపల్లి శీను, పేరం సత్యనారాయణ, మాదాల తిరుపతిరావు, కొనికి కొండయ్య, అమర మురళి, పి సుదర్శన్, భాస్కర్, మైలవరం వీరబాబు, జావిద్, సోమి వెంకటేశ్వర్లు, నమ్మి భాను, తుపాకుల రవణమ్మ, బోదాల నందకుమారి, పితాని పద్మ, ఎర్రం శెట్టి పద్మ, మట్టే లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు,

## జాతిపితమహాత్మాగాంధీకిఘననివాళులర్పించిన రాష్ట్రవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నైజాం గేట్ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు పేదలకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాజీ బాబా మాట్లాడుతూ సత్యం అహింస శాంతిసామాజిక సమానత్వం వంటి విలువలను గాంధీజీ తన జీవితాంతం ఆచరించి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ నాయకత్వం దేశ ప్రజల్లో ఐక్యత, స్వాతంత్ర్య కాంక్షను బలపరిచిందని తెలిపారు. అహింసా మార్గంలో ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయన అందించిన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.గాంధీజీ కలలుగన్న సమాజంలో పేదలు బలహీన వర్గాలు మైనారిటీలు సహా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం హక్కులు, అవకాశాలు ఉండాలని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజలజీవితాల్లోఆచరణలోకితీసుకురావడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్టమాజీ డైరెక్టర్ దేరంగులరమణ, క్రిస్టియన్ మైనారిటీ పశ్చిమ అధ్యక్షుడు బత్తుల పాండు, పశ్చిమ మహిళా అధ్యక్షురాలు భవాని, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోలగాని శ్రీనివాసరావు, రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి పైడా శ్రీనివాసరావు, రాష్ట్ర ఇంటిలెచెర్ ప్రధాన కార్యదర్శి ఏనుగుల సునీల్.జిల్లా కార్యదర్శి మజ్జి శీను, జిల్లా మైనారిటీ కార్యదర్శి నజీరుద్దీన్, జిల్లా కార్యదర్శి షేక్ అహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అబ్దుల్ ఘని, డివిజన్ ఎస్సీ అధ్యక్షుడు పల్లె బాబు, మైనారిటీ నాయకులు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ రెహమాన్, షేక్ బాషా, సయ్యద్ జాకీర్, రసూల్ అబ్దుల్లా గౌసి, ఖాదర్ బాషా, మహమ్మద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ మహాత్ముని బోధనలు మానవాళికి ఆదర్శప్రాయం

- మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో రాంపిళ్ళ జయప్రకాష్
- సాహితీ ప్రియులు సిహెచ్. మారుతి ప్రసన్నకు "దేశభక్త సాహితీ బంధు" బిరుదు ప్రధానం
- ఉప్పులూరి లక్ష్మీనారాయణ విరచిత "కాశీ మణికర్ణికేశ్వరి మాత" పుస్తక ఆవిష్కరణ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 : (వార్త ప్రభ ప్రతినిధి)** మహాత్మా గాంధీ బోధనలు మానవాళికి ఆదర్శప్రాయమని ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మా గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ అన్నారు. శుక్రవారం విజయవాడ పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ మాట్లాడుతూ సత్యం అహింసలే ఆయుధాలుగా బ్రిటిష్ పాలకులను మహాత్మా గాంధీ గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను విశ్వవ్యాప్తం చేయాలనే లక్ష్యంతోనే తాము గాంధీ దీక్షలను ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. తన తాత సయ్యద్ రాంపిళ్ళ అప్పలస్వామి, తన తల్లిదండ్రులు సర్దార్ రాంపిళ్ళ సూర్యనారాయణ- నరసాయమ్మ దంపతులు స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులని, వారి వారసులుగా తమ కుటుంబం గాంధీ మార్గంలో పయనిస్తోందని చెప్పారు. సభాధ్యక్షత వహించిన గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీకి విజయవాడ నగరంతో అవినాభావ సంబంధం ఉందని, ఆయన స్వాతంత్రోద్యమ కాలంలో పలుమార్లు విజయవాడ వచ్చారని వివరించారు. గాంధీ దీక్షల ద్వారా సమాజంలో గాంధీ బోధనలను విస్తృతం చేయాలన్న లక్ష్యంతో రాంపిళ్ళ జయప్రకాష్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన గాంధీ దీక్షల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ సందర్భంగా తొలుత ప్రముఖ గాందేయవాది ఉప్పులూరి లక్ష్మీనారాయణ పండితుల వారిచే గాంధీ దేవాలయంలో గాంధీ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ పండితులు రచించిన "కాశి మణికర్ణికేశ్వరి మాత" పద్య శతకాన్ని రాంపిళ్ళ జయప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ చే ప్రముఖ సాహితీ ప్రియులు చెట్లపల్లి మారుతి ప్రసన్న కు "దేశభక్త సాహితీ బంధు" బిరుదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన హనుమ, తమ్మిన సోనియా, బైపిళ్ళ చాముండేశ్వరి దేవి, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ్మిన మారుతి, తమ్మిన అవినాష్, వాకర్స్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం ఏడుకొండలు,ఎక్స్ రే ప్రధాన కార్యదర్శి బి. ఆంజనేయ రాజు, ఎక్స్ రే కోశాధికారి సి హెచ్. సుబ్బయ్య, డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి వి. విశ్వేశ్వరయ్య, రసభారతి అధ్యక్షులు పొన్నలూరి లక్ష్మణరావు, నాటక రత్న వేమూరి నాగేశ్వర శర్మ, పి. పేరయ్య శర్మ, ప్రముఖ మెజీషియన్ ఎస్ ఎన్ రోహిణి కాంత్ ,కళాకారులు ఎస్.కె.హుస్సేన్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలే దేశానికి మార్గదర్శకం

### గాంధీ హిల్‌పై ఘనంగా 157వ గాంధీ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను నేటి తరానికి చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భారత ప్రభుత్వ మాజీ కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కె.వి. చౌదరి అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.గాంధీ హిల్ ఫౌండేషన్, ఏపీ గాంధీ స్మారక నిధి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ గాంధీ హిల్‌పై 157వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ హిల్ ఫౌండేషన్, ఏపీ గాంధీ స్మారక నిధి చైర్మన్ డా. గాంధీ పి.సి. కాజా అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి. చౌదరి మాట్లాడుతూ గాంధీజీ జీవితం ప్రపంచానికే ఒక గొప్ప సందేశమన్నారు. సత్యం, అహింస, సామరస్యం, సేవ వంటి విలువలను వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో గాంధేయ భావాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్. మూర్తి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా ఏఫెట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీ ఈ ఓ డి. రామకృష్ణ, గాంధీ హిల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డా. జంధ్యాల శంకర్, ఏపీ గాంధీ స్మారక నిధి వైస్ ప్రెసిడెంట్ డి. చక్రపాణి, గాంధీ హిల్ ఫౌండేషన్, ఏపీ గాంధీ స్మారక నిధి కార్యదర్శి వై. రామచంద్రరావు, సలహాదారు డా. తునికుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు ప్రముఖులు గాంధీజీ స్వాతంత్ర్యోద్యమంలో పోషించిన పాత్రను, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం బెలగా భీమేశ్వరరావు రచించిన 'భూమి నవ్వాలి', డా. జి.వి. పూర్ణచంద్ రచించిన 'బెజవాడలో గాంధీజీ' పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, స్వచ్ఛత, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మానవతను నింపే మానవత సంస్థ





**చెరుకుపల్లి మండలం అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను చెరుకుపల్లి శాఖ ను ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మారు బోయిన కోటేశ్వరావు మాట్లాడుతూ పర్యావరణం విద్యార్థులు నైతిక విలువలు బోధన పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మహిళా సాధికారికత రక్తదానం నేత్రదానం అవయవదానం మరియు శాంతి ర్యాలీలు చైతన్య కార్యక్రమాలు ఈ సంస్థ ప్రధాన లక్ష్య మన్నారు. అలాగే అనాధలకు దివ్యాంగులకు వృద్ధులకు సేవలు వైద్య శిబిరాలు తదితర పేద గొడుగు బలహీన వర్గాలకు మానవ సేవ చేసే విధంగా ఈ సంస్థ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో 141 శాఖలు శాఖలు ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పావులూరి రమేష్, మొహమాటం శ్రీనివాసరావు ఉప్పల సాంబశివరావు డాక్టర్ ఈవూరి గణేష్, మత్తి భాస్కరరావు, మొహమాటం రాధాకృష్ణమూర్తి, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, రావూరి ఆంజనేయులు, దీవి రాంబాబు, తుమ్మల సుబ్బారావు, ఆసిఫ్ అలి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్త ప్రభ ప్రతినిధి)** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా భవానీపురం స్వాతి రోడ్డు, శివాలయం రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీజీ, అమరజీవి పొట్టి శ్రీరాములు , మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం చేసిన త్యాగం చిరస్మరణీయమని, కొణిజేటి రోశయ్య ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని బుద్ధా వెంకన్న గారు పేర్కొన్నారు.మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించడం ద్వారా వారి సేవలను, త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు చూపిన మార్గంలో ప్రజాసేవ కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కొణిజెటి రమేష్, యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరావు, చిన్న సుబ్బయ్య, మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాలనీలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు

### గర్భిణీలకు వేడుకగా సీమంతం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2: (వార్త ప్రభ ప్రతినిధి )**జక్కంపూడి వైఎస్సార్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలు 1, 2లో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సీమంతం నిర్వహించి, వారికి చీరలను అందజేశారు. సీమంతం కార్యక్రమానికి చీరలను అందించిన జాలిపర్తి గోపాలకృష్ణ కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ సీ డీ పీ ఓ భానుమతి, సూపర్‌వైజర్ మేరీ హెలెన్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గర్భిణులు, తల్లులు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం పట్ల అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్రను సీడీపీఓ భానుమతి వివరించారు.

## పెద్దలను గౌరవించు

పెద్దవారి దగ్గర
ఉండాలి వినయంగా
ఏ దానికి తొందర
పడరాదు సోదరా!
పెద్దల ఆశీస్సులు
తప్పక ఉండాలోయ్!
ఎల్లప్పుడు మనసులు
శాంతితో నిండాలోయ్!
పెద్దల గద్దింపులు
సరిచేయును బ్రతుకులు
వారు చేయు బోధలు
భవిష్యత్తుకు బాటలు
పెద్దోళ్లను భక్తితో
పలకరించు ప్రేమతో
ఇవ్వాలి గౌరవము



అదే ఆశీర్వాదము

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రేసులో జూనెబోయిన శ్రీనివాసరావు?

## సీపీఐ తరఫున బరిలోకి దిగే యోచనపై రాజకీయ వర్గాల్లో చర్చ

## న్యాయవాదిగా, ప్రజా సమస్యలపై పోరాటాలతో స్థానికంగా గుర్తింపు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 2 (వార్తప్రభ):**జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ పదవికి ఎవరు పోటీ చేస్తారు? ఏ పార్టీ తరఫున బరిలోకి దిగుతారు? ఎలాంటి రాజకీయ సమీకరణాలు చోటుచేసుకుంటాయి? అనే అంశాలపై పట్టణంలో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో సీపీఐ పట్టణ కార్యదర్శి, రాష్ట్ర--జిల్లా స్థాయి నాయకుడు, ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు పేరు చైర్మన్ అభ్యర్థిత్వం కోసం పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నట్లు సమాచారం. అయితే ఆయన అభ్యర్థిత్వంపై అధికారికంగా పార్టీ నిర్ణయం వెలువడాల్సి ఉంది.

**ప్రజా సమస్యలపై పోరాటాలతో గుర్తింపు** జూనెబోయిన శ్రీనివాసరావు న్యాయవాద వృత్తితో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ స్థానికంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖలపై ఒత్తిడి తీసుకురావడం, ప్రజల తరఫున ప్రశ్నించడం వంటి కార్యక్రమాల్లో ఆయన చురుకుగా వ్యవహరించారని పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, కాలనీల అభివృద్ధి, పార్కులు, పట్టణ ప్రణాళిక తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చే సమస్యలను రాజకీయంగా ప్రస్తావిస్తూ వచ్చిన అనుభవం ఆయనకు ఉందని సీపీఐ శ్రేణులు చెబుతున్నాయి.

**న్యాయవాదిగా ప్రత్యేక పరిచయం** న్యాయవాద వృత్తి కారణంగా పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలతో పరిచయం ఏర్పడటం కూడా తనకు అనుకూల అంశమని ఆయన అనుచరులు భావిస్తున్నారు. ప్రజా




సమస్యలను న్యాయపరమైన కోణంలో పరిశీలించే అవకాశం ఉండటంతో పాటు, సమస్యలకు చట్టపరమైన పరిష్కార మార్గాలను సూచించడంలో ఆయనకు అనుభవం ఉందని చెబుతున్నారు.

**వివిధ వర్గాలతో పరిచయాలు** శ్రీనివాసరావుకు పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలతో పరిచయాలు ఉన్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఓసీ వర్గాలకు చెందిన ప్రజలతో వ్యక్తిగత పరిచయాలు, ప్రజా సమస్యలపై కలిసి పనిచేసిన అనుభవం తన అభ్యర్థిత్వానికి బలంగా మారవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే ఎన్నికల్లో వ్యక్తిగత పరిచయాలు ఎంతవరకు ఓట్లుగా మారతాయనేది రాజకీయంగా కీలక అంశంగా మారనుంది.

**సీపీఐ అభ్యర్థిత్వంపై ఆసక్తి** సీపీఐ తరఫున జూనెబోయిన శ్రీనివాసరావు చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగితే పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు అవకాశం ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీపీఐకి ఉన్న సంప్రదాయ రాజకీయ నేపథ్యం, పార్టీ శ్రేణులు, శ్రీనివాసరావుకు ఉన్న వ్యక్తిగత పరిచయాలు కలిసివస్తే ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలం మాత్రమే కాకుండా స్థానిక అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం, వార్డుల వారీగా ఉన్న రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలు, కూటములు, అభ్యర్థుల సామాజిక నేపథ్యం వంటి అనేక అంశాలు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

**పట్టణ అభివృద్ధిపైనే ప్రజల దృష్టి** మున్సిపల్ చైర్మన్ పదవి పట్టణ రాజకీయాల్లో కీలకమైనదిగా ప్రజలు భావిస్తున్నారు. చైర్మన్‌గా ఎన్నికయ్యే వ్యక్తి పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సమన్వయ పాత్ర పోషించాల్సి ఉంటుంది. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాలు, పార్కులు, పట్టణ విస్తరణ, ట్రాఫిక్ సమస్యలు, ఆక్రమణలు, పన్నుల వసూళ్లు, మున్సిపల్ సేవలు వంటి అనేక అంశాలపై ప్రజల్లో ఆశలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవికి పోటీ చేసే అభ్యర్థి "ఎవరు?" అనే ప్రశ్నతో పాటు "పట్టణ సమస్యలపై ఎవరు సమర్థవంతంగా పనిచేయగలరు?" అనే చర్చ కూడా ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

**అధికారిక ప్రకటన ఎప్పుడు?**ప్రస్తుతం జూనెబోయిన శ్రీనివాసరావు పేరు చైర్మన్ అభ్యర్థిత్వం కోసం రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నప్పటికీ, ఆయన అభ్యర్థిత్వంపై సీపీఐ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పార్టీ నిర్ణయం, ఎన్నికల సమీకరణాలు, పొత్తుల పరిస్థితి, చైర్మన్ పదవికి సంబంధించిన రిజర్వేషన్ తదితర అంశాలు తుది నిర్ణయంలో కీలకంగా మారే అవకాశం ఉంది.

శ్రీనివాసరావు పేరు అధికారికంగా ఖరారైతే జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలయ్యే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చివరకు ఎవరి అభ్యర్థిత్వం ఖరారవుతుంది? ఏ పార్టీ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తుంది? జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ ఎలా రూపుదిద్దుకుంటుంది? అన్నది రానున్న రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి గడ్డం రాంబాబు యాదవ్?

## కూటమి తరఫున అవకాశం కల్పించాలని ఆకాంక్ష



**జగ్గయ్యపేట, అక్టోబర్ 2 (వార్తప్రభ):**స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీల్లో కసరత్తు మొదలైన నేపథ్యంలో జగ్గయ్యపేటకు చెందిన టీడీపీ కార్యకర్త గడ్డం రాంబాబు యాదవ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. గత 18 సంవత్సరాలుగా టీడీపీ కార్యకర్తగా కొనసాగుతున్న రాంబాబు యాదవ్.. వివిధ ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. స్థానిక సమస్యలపై అవగాహనతో పాటు ప్రజలతో వ్యక్తిగత అనుబంధం కలిగి ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రజలకు అవసరం వచ్చిన సందర్భాల్లో అందుబాటులో ఉండటంతో పాటు, అకాల వర్షాలు, వరదలు, కరోనా సమయంలో నిత్యావసర సరుకులు, కూరగాయల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. అలాగే యాదవ సంఘం, బీసీ సంఘాల నాయకుడిగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆయా వర్గాలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభిస్తే ప్రజలతో తనకున్న అనుబంధం, స్థానిక అంశాలపై అవగాహన, ఎన్నికల నిర్వహణపై అనుభవాన్ని ఉపయోగించుకోవాలని రాంబాబు యాదవ్ భావిస్తున్నట్లు సమాచారం. కూటమి తరఫున అవకాశం కల్పించాలని ఆయన కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే అభ్యర్థుల ఎంపిక, స్థానిక సమీకరణాలు, కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అనంతరం తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. స్థానిక రాజకీయాల్లో తనకున్న పరిచయాలు, పార్టీ కార్యకర్తలతో అనుబంధం, ఎన్నికల నిర్వహణపై అవగాహనను ఆధారంగా చేసుకుని రాంబాబు యాదవ్ ఈసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ ప్రస్తుతం జగ్గయ్యపేట రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది.

# వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు: కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి,



**రెడ్డిగూడెం అక్టోబర్ 2(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండలంలో నిర్వహించిన జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. వారి దేశసేవ, నిజాయితీ, అహింస, క్రమశిక్షణ, ప్రజాసేవా స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశ ప్రజలకు గాంధీజీ చూపిన అహింసా మార్గం, శాస్త్రి చాటిన నిరాడంబరత, దేశభక్తి, కర్తవ్యనిబద్ధత నేటి తరానికి ఆదర్శమని కుప్పిరెడ్డి వెంకట రెడ్డి పేర్కొన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల మాజీ వైస్ ఎంపీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చాట్ల రాబర్ట్ , మైలవరం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి , ఎన్టీఆర్ జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రటరీ గుడిసె ప్రభాకరరెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు పైడిమర్ల శ్రీనివాసరెడ్డి ,యూత్ నాయకులు గుంటక కులతదీప్ రెడ్డి, బత్తుల వీరబాబు ,ఎస్ సీ సెల్ గ్రామ పార్టీ మల్లాది బాబు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట కోర్టులో పెరుగుతున్న పెండింగ్ కేసులు

## అదనపు న్యాయమూర్తి లేక విచారణకు ఆటంకాలు

## నాలుగు మండలాల కేసులకు ఒకే కోర్టు.. కక్షిదారులకు ఇబ్బందులు




**జగ్గయ్యపేట, అక్టోబర్ 2 (వార్తప్రభ):**జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కేసులతో జగ్గయ్యపేట కోర్టుపై పని భారం పెరుగుతున్నట్లు న్యాయవర్గాలు, కక్షిదారులు పేర్కొంటున్నారు. నాలుగు మండలాల పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసులు జగ్గయ్యపేట కోర్టు పరిధిలోకి రావడంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతోందని వారు చెబుతున్నారు. జగ్గయ్యపేటలో ప్రిన్సిపల్ కోర్టుతో పాటు అదనపు కోర్టు కూడా ఉంది. అదనపు కోర్టులో జగ్గయ్యపేట, చిల్లకల్లు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన క్రిమినల్ కేసులతో పాటు మనోవర్తి, గృహహింస తదితర కేసులు విచారణకు వస్తున్నట్లు న్యాయవర్గాలు చెబుతున్నాయి.

**ఏడాదిన్నరగా అదనపు జడ్జి కొరత?**2025 మార్చి నుంచి అదనపు న్యాయమూర్తి లేకపోవడంతో కేసుల విచారణపై ప్రభావం పడుతోందని కక్షిదారులు చెబుతున్నారు. ఇటీవల నూతన నియామకాల్లో భాగంగా న్యాయమూర్తి వచ్చినప్పటికీ, శిక్షణకు వెళ్లాల్సి ఉండటంతో పూర్తిస్థాయిలో విచారణ కొనసాగడం లేదని వారు పేర్కొంటున్నారు. అదనపు కోర్టులో సుమారు 3,000 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు న్యాయవర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక గణాంకాలు వెల్లడించాల్సి ఉంది. శిక్షణ పూర్తి చేసుకున్న న్యాయమూర్తిని పూర్తిస్థాయిలో నియమిస్తే కేసుల విచారణ వేగవంతమయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పెరుగుతున్న పని భారం** ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ కొనసాగుతున్నప్పటికీ, కేసుల సంఖ్య పెరగడంతో పని భారం అధికమవుతోందని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో కొన్ని కేసులు సకాలంలో ముందుకు సాగడం లేదని కక్షిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆందోళనల ప్రభావం**న్యాయవాదులపై దాడుల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం కోసం చేపడుతున్న ఆందోళనలు, కోర్టు విధుల బహిష్కరణ వంటి కార్యక్రమాలు కూడా కొన్ని సందర్భాల్లో కేసుల విచారణపై ప్రభావం చూపుతున్నాయని కక్షిదారులు చెబుతున్నారు. దూర ప్రాంతాల నుంచి విచారణ కోసం జగ్గయ్యపేటకు వచ్చే కక్షిదారులకు వాయిదాలు, విచారణ తేదీలు తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొంటున్నారు.

**అదనపు న్యాయ సదుపాయాలు అవసరం**కేసుల సంఖ్య, కోర్టు పరిధి, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జగ్గయ్యపేటలో అవసరమైన స్థాయిలో అదనపు న్యాయ సదుపాయాలు, న్యాయమూర్తుల నియామకం చేపట్టాలని న్యాయవర్గాలు, కక్షిదారులు కోరుతున్నారు. అదేవిధంగా పెండింగ్ కేసులపై అధికారిక గణాంకాలను వెల్లడించి, కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ 51వ వార్షికోత్సవం

## - 263 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.80 లక్షల ఉపకార వేతనాలు



**తిరుపతి, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఆర్థిక సహాయం చేస్తున్న శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘం 51వ వార్షికోత్సవ వేడుకలు పూతలపట్టు మండలం పేటమిట్టలోని మంగళ్ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, సీఏ తదితర కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన 263 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాదాపు రూ.80 లక్షల విలువైన ఉపకార వేతనాలను అందజేశారు. పాటూరి రాజగోపాల్ నాయుడు ఆశయాలకు అనుగుణంగా అమర రాజా సంస్థల అధినేత డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు ఈ సంస్థను స్థాపించారు. గత 51 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సహాయాన్ని అందిస్తూ సంస్థ సేవలను కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల ప్రతిభకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడిన అనంతరం తమవంతుగా మరికొందరు పేద విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. సంస్థకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అధ్యక్షురాలు డా. గౌరినేని రమాదేవి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ప్రతిభావంతుడైన విద్యార్థి తన లక్ష్యాన్ని వదులుకోకూడదనే ఉద్దేశంతో విద్యా సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. పి. కృష్ణయ్య, ఐఏఎస్ (రిటైర్డ్), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి దేశానికి, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం విద్యార్థులకు అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మహదేవ నాయుడు, కార్యవర్గ సభ్యులు సతీష్ రాళ్లపల్లి, బాలాజీ కిరణ్, ప్రణీత్ సుధీర్, డా. ప్రసాద్, ఉమాకాంత్, పేటమిట్ట మాజీ సర్పంచ్ గల్లా రాధాకృష్ణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోరాట కేంద్రంగా గన్నవరం తహసీల్దార్ కార్యాలయం: ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**గన్నవరం, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద విమానాశ్రయ విస్తరణ, ఏలూరు కాలువ మళ్ళింపు నిర్వాసితులు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. దశాబ్ద కాలంగా తమకు జరుగుతున్న అన్యాయంపై పోరాడుతున్న బాధితులు, గాంధీ జయంతిని పురస్కరించుకుని శాంతియుత మార్గంలో ఈ నిరసన చేపట్టారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ దీక్షా శిబిరానికి పలు ప్రజాసంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. గతంలో భూ సమీకరణ పేరుతో దావాజీగూడెం, అల్లాపురం, బుద్ధవరం గ్రామాల పరిధిలో వందలాది మంది పేదల ఇళ్లను, వ్యవసాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అల్లాపురం పరిధిలో 552 మంది మధ్యతరగతి ఉద్యోగులు తమ కష్టార్జితంతో, బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేసిన ప్లాట్లను కూడా విమానాశ్రయ అవసరాల కోసం తీసుకోవడంతో వారంతా రోడ్డున పడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు, స్థలాలు కోల్పోయిన 423 మంది పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ లబ్ధి చేకూర్చడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (విఆర్ఏలు) తమ సమస్యల కోసం గత 17 రోజులుగా ఇక్కడే దీక్షలు చేస్తున్నారని, ఇప్పుడు 13 ఏళ్ల నిర్వాసితుల సమస్య పరిష్కారం కోసం ప్రారంభమైన ఈ దీక్షతో గన్నవరం తహసీల్దార్ కార్యాలయం ప్రధాన పోరాట కేంద్రంగా మారిందని అన్నారు. దశాబ్ద కాలంగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడం విచారకరమన్నారు. ?పదేళ్ల కిందటే బాధితుల పరిహారం కోసం 37 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నప్పటికీ, ఆ నిధులు ఏమయ్యాయో సమాధానం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించి, ప్రత్యామ్నాయ మార్గాలు చూపకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకుని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షకు సీపీఐ నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్, సీఐటీయు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి తదితర ప్రజాసంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత బాధితుల ప్రతినిధులు వేదవతి, కొడాలి సుధాకర్ సహా పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

# గాంధీజీ జీవితం సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

## కృష్ణా జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2026 ప్రదానోత్సవం.



**మచిలీపట్నం అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛతను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల జీవన విధానంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ పరిశుభ్రత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కృష్ణా జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్--2026 (రెండో విడత) జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయిలో ఎంపికైన అవార్డు గ్రహీతలకు అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను జిల్లా కలెక్టర్ అభినందించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జీవితం ఒక పరిపూర్ణ మానవుడు ఎలా ఉండాలో చూపించే నిలువెత్తు నిదర్శనమన్నారు. గాంధీజీ తన కాలంలో అత్యున్నత విద్యను అభ్యసించి, బారిస్టర్‌గా మంచి ఆదాయం సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ, వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజం, దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. దక్షిణాఫ్రికాలో గాంధీజీకి రైలులో జరిగిన అవమానకర ఘటన ఆయన జీవితాన్నే మార్చివేసిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఫస్ట్‌క్లాస్ టికెట్ ఉన్నప్పటికీ జాతి వివక్ష కారణంగా ఆయనను రైలు నుంచి బయటకు పంపించారని, అయితే ఆ ఘటనను కేవలం తనకు జరిగిన వ్యక్తిగత అవమానంగా కాకుండా ఒక సమాజానికి జరుగుతున్న అన్యాయంగా గాంధీజీ గుర్తించారని చెప్పారు. ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే నిర్ణయించుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో కూడా గాంధీజీ వ్యక్తిగతంగా సంబరాల్లో పాల్గొనకుండా, దేశ విభజన నేపథ్యంలో అల్లర్లతో అశాంతిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల మధ్యకు వెళ్లి శాంతి నెలకొల్పేందుకు కృషి చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం దశాబ్దాల పాటు పోరాడిన అనంతరం లక్ష్యం సాధించినప్పటికీ, వ్యక్తిగత ఆనందం లేదా పదవిని ఆశించకుండా ప్రజల కష్టాలను తీర్చేందుకు పనిచేశారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సామాజిక బాధ్యత, సేవాభావం, స్వచ్ఛత పట్ల నిబద్ధతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణకు కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు, స్థానిక సంస్థలను గుర్తించి అవార్డులతో సత్కరించడం ద్వారా మరింత మందిలో స్ఫూర్తి కలిగించాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పర్యాటక శాఖ జిల్లా అధికారి రామ లక్ష్మణరావు, వ్యవసాయ శాఖ జేడీ జ్యోతి రమణి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దయాకర్, గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఇతర అధికారులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ కు కాంగ్రెస్ నివాళులు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్ర కిరణ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు,జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన అహింసా మార్గం, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గాంధీజీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అక్కల నాగేంద్ర ప్రసాద్,రాగాల రాము, పోతురాజు థామస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి -సీఐ సుబ్రహ్మణ్యం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):** యువత లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను చేరుకోవాలను చేరుకోవాలని సూచించారు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం. మండల పరిధిలోని కేతనకొండలోని గ్రామం లో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ను ఆయన విదేశీయులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాలు, యువత చదువును, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును, నాశనం చేస్తున్నాయని, వాటిని అలవాటు చేసుకోకుండా చదువు మీద, కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకునే విషయంలో దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రేస్ మినిస్ట్రీస్ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అమెరికా దేశం నుండి వచ్చిన లిండ్సే మరియు అలెక్స్ మాట్లాడుతూ ప్రపంచమంతా ఇప్పుడు టెక్నాలజీలో ఎంతో ముందుకు వెళుతుందని యువత కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండడం ఎంతో అవసరమని అన్నారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా మాట్లాడుతూ, గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న ఎన్నో సామాజిక కార్యక్రమాలలో యువతకు కంప్యూటర్ శిక్షణ ఉచితముగా అందించడం కూడా ఒక భాగమని, యువత చెడు వ్యసనాలను విడిచి, మంచి క్రమశిక్షణ కలిగిఈ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శ్రద్ధగా నేర్చుకొని టెక్నాలజీలో ఎదగాలని, 10 కంప్యూటర్లను ఒక టీచర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్సై సన్యాసినాయుడు,గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, బెరాక మినిస్ట్రీస్ పాస్టర్ పాల్, అనిల్, యోహాను, నాగరాజు మరియు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో మహాత్మా గాంధీకి ఘన నివాళి

**బాపు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన కాంగ్రెస్ శ్రేణులు**
**ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2, (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ డీసీసీ ఉపాధ్యక్షుడు దమ్మని శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో 286వ డివిజన్ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం సత్యం, అహింసలను ఆయుధాలుగా మలిచి బ్రిటిష్ పాలనను గడగడలాడించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన బోధించిన ఆదర్శాలు, సిద్ధాంతాలు యావత్ ప్రపంచానికే మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన శాంతియుత మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ దేశ సమగ్రతను, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరేష్, గడ్డం రాజేందర్ రెడ్డి, డీసీసీ సెక్రెటరీ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, జిల్లా కార్యదర్శులు ఎం.డి. జాకీర్, బంటు నరేష్, బండి శ్యామ్ గౌడ్, పి. మహిపాల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి గుమ్మడి మధుసూదన్, గోలి రమేష్ గుప్తా, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, బి. మల్లారెడ్డి, ఎం. వెంకటేష్ ముదిరాజ్, జి. రమేష్, ఎస్. నరసింహులు, కే. శ్యామ్ రావు, డి. ఆనంద్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కూన శ్రీశైలం గౌడ్**
**సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపు**



**షాపూర్ నగర్, అక్టోబర్ 2, (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి అనే మూడు ప్రధాన ఆయుధాలతో యావత్ దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించారని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో బాపు చేసిన త్యాగాలు, సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన చూపిన శాంతియుత మార్గం నేటి యువతకు, భావితరాలకు నిత్య స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# ఆర్య వైశ్యులు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**చేజర్ల అక్టోబర్ 02 (వార్తాప్రభ)** చేజర్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా మాజీ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడి శ్రీను మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుధాకర్ రావు కార్యదర్శి ప్రభాకర్ రావు ట్రెజరర్ రేవతి లక్ష్మణ విగ్రహ నిర్మాణ కర్త దేవతి సుబ్బారావు మరియు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాంధీ అభిమానులు పాల్గొని గాంధీ మహాత్ముకు నివాళు లర్పించి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు చెప్పడం జరిగినది. పై కార్యక్రమమునకు దేవతి ప్రసాద్ అమరా సురేంద్ర గాదరిశెట్టి నాగేశ్వరావు సురేష్ బొగ్గవరపు భానుతేజ కమలేశ్ నాయుడు ఇంకా అభిమానులు పాల్గొన్నారు.

## మహాత్ముని స్ఫూర్తి మరువలేనిది..సిరాజుద్దీన్



**చేజర్ల అక్టోబర్ 02 (వార్తాప్రభ)** చేజర్ల మండల కేంద్రములోని బస్టాండు ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్య పోరాటానికి అలుపెరుగని పోరాటం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేజెర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమర్ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సోమవరపు హజరత్తయ్య టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచల రెడ్డి మాదాల కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి స్ఫూర్తితో పరిశుభ్రమైన తిరుపతిని నిర్మిద్దాం

**- స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్రకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**
**- స్వచ్ఛత ప్రజా ఉద్యమంగా మారాలి: రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్**



**తిరుపతి, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా గాంధీ చూపిన సిద్ధాంతాలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుందరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర--స్వచ్ఛతా హి సేవా అవార్డులు--2026 జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.స్వచ్ఛత, సుందరీకరణ, వాయు కాలుష్య నివారణలో స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న స్వచ్ఛ లీగ్ పోటీల్లో తిరుపతి నగరం 2024, 2025 సంవత్సరాల్లో వరుసగా దేశవ్యాప్తంగా టాప్--3లో నిలవడం గర్వకారణమన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడం ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.తిరుపతి నగరంలో ప్రతిరోజూ సుమారు 250 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, ప్రస్తుతం 70 నుంచి 80 టన్నుల వ్యర్థాలను మాత్రమే స్థానికంగా ప్రాసెస్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన వ్యర్థాలను శ్రీరామపురం డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం పది నిమిషాల సమయం కేటాయించాలని పిలుపునిచ్చారు.తిరుపతి జిల్లాలోని రామాపురంలో రూ.300 కోట్లకు పైగా వ్యయంతో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, 2027 డిసెంబర్ లేదా 2028 జనవరి నాటికి ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**స్వచ్ఛత ప్రజా ఉద్యమంగా మారాలి: నరసింహ యాదవ్**కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం తమ ఇంటి నుంచే స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు.స్వచ్ఛాంధ్ర సాధనను ప్రజా ఉద్యమంగా మలచేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, విద్యార్థులు, యువత సమన్వయంతో పనిచేయాలని నరసింహ యాదవ్ కోరారు. తిరుపతి నగరానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నందున పరిశుభ్రతలోనూ ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి ఇంటి నుంచి ప్రతి వీధి వరకు ప్రజా ఉద్యమంగా మలచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని కోరారు.పరిసరాల అపరిశుభ్రత వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించారు. వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, విధుల సమయంలో మాస్కులు, గ్లౌజులు, సేఫ్టీ కోట్లు వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని అధికారులను సూచించారు.కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు బాక లక్ష్మి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్జీవోలు, విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో విశేష సేవలు అందించిన సిబ్బందికి స్వచ్ఛతా హి సేవా అవార్డులు--2026 ప్రదానం చేశారు.

# శాంతి, అహింసలతో స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ

**శంభీపూర్‌లో బాపు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన శంభీపూర్ క్రిష్ణ**
**సమాజంలో సామరస్యం పెంపొందించాలని బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు**



**దుండిగల్, అక్టోబర్ 2, (వార్తాప్రభ) :** శాంతి, అహింసా మార్గంలో పోరాటం సాగించి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కొనియాడారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడారు. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఉన్నత విలువలను యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన యుగపురుషుడు గాంధీజీ అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు ఆయన ఎంచుకున్న అహింసా మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాపు ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, సోదరభావం, సామరస్యం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన నిస్వార్థ త్యాగాలను, సేవలను నిరంతరం స్మరించుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎస్.వి. సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ నాయక్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, సుంకరి వినోద్, అనిల్, బబ్లూ, విక్కీ, రాకేష్, ఆకాష్, నవీన్, ప్రభాకర్, సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మిరప విత్తనాల ఆరోపణలు!

**● 25 నుంచి 30 ఎకరాల్లో మిరప పంటకు నష్టం? ● రైతులను నష్టాల్లోకి నెట్టిన విత్తనాల వ్యవహారం.. ● ఫెర్టిలైజర్ దుకాణం నిర్వహణపై ప్రశ్నల వర్షం ● నష్టపోయిన రైతులకు డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారంటూ ఆరోపణలు ● ఫిర్యాదు చేస్తేనే చర్యలా? ● అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మాలబంజరు:మిరప సాగుపై ఆశలు పెట్టుకున్న రైతులకు విత్తనాల వ్యవహారం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని మాలబంజరు ప్రాంతానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 25 నుంచి 30 ఎకరాల్లో సాగు చేసిన మిరప పంటకు నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ, విత్తన, ఎరువుల శాఖల అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**నష్టపోయిన రైతులకు డబ్బులు ఇచ్చి సరిపెడుతున్నారా?** ఏన్మార్‌కు చెందిన విత్తనాల విక్రయదారుల నుంచి విత్తనాలు కొనుగోలు చేసిన కొంతమంది రైతులకు నష్టం జరిగినట్లు, వారికి డబ్బులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే పరిహారం చెల్లించడం మాత్రమే సమస్యకు పరిష్కారం కాదని రైతులు అంటున్నారు. విత్తనాల నాణ్యతలో నిజంగా లోపం ఉందా? ఎంతమంది రైతులు ఈ విత్తనాలను కొనుగోలు చేశారు? ఎంత విస్తీర్ణంలో పంట నష్టపోయింది? రైతులకు జరిగిన మొత్తం నష్టం ఎంత? అనే అంశాలపై అధికారిక విచారణ జరపాలని కోరుతున్నారు.

**ఫిర్యాదు చేస్తేనే చర్యలా?**విత్తనాలపై రైతుల నుంచి ఫిర్యాదులు, ఆవేదనలు వ్యక్తమవుతున్నప్పటికీ అధికారులు స్పందించే తీరు ప్రశ్నార్థకంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. "ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటాం" అనే విధానం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చిన తర్వాతే కాకుండా, పంట నష్టంపై స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవాలను వెలికితీయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రైతులు అంటున్నారు.

**ఫెర్టిలైజర్ దుకాణం నిర్వహణపై విచారణ ఎప్పుడు?**విత్తనాల విక్రయం, నిల్వ, బిల్లులు, లైసెన్స్ వివరాలు, సంబంధిత కంపెనీ సరఫరా రికార్డులు, రైతులకు విక్రయించిన విత్తనాల బ్యాచ్ నంబర్లు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. అనుమానాలు ఉన్న విత్తనాలను పరీక్షలకు పంపి, నాణ్యతపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**ముడుపుల ఆరోపణలపై కూడా విచారణ జరపాలి**ఈ వ్యవహారంలో అధికారుల పేర్లు ప్రస్తావిస్తూ ముడుపుల ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో, వాటిపై కూడా ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని రైతులు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆరోపణలకు ఆధారాలు లేవని స్పష్టత ఇవ్వాలని వారు అంటున్నారు.

**రైతు నష్టమే కాదు.. బాధ్యత ఎవరిది?**విత్తనాలు కొనుగోలు చేసి పంట సాగు చేసిన రైతు నష్టపోతే, అతని వెనుక ఉన్న కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఉంటుంది. అందువల్ల పంట నష్టానికి అసలు కారణం ఏమిటో శాస్త్రీయంగా నిర్ధారించి, బాధ్యులెవరైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతుల ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, విత్తనాల నాణ్యతపై నిజానిజాలు బయటపెట్టి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# మహాత్మా గాంధీ భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు

**మహాత్మ గాంధీ కి నివాళులు అర్పించిన మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేశ్ గౌడ్.**



**జవహర్ నగర్, అక్టోబర్ 02(వార్తా ప్రభ)**157వ గాంధీ జయంతి వేడుకల్లో జవహర్ నగర్ మాజీ మేయర్ జవహర్ నగర్ 3వ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పై మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి భారతజాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ, నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, మనోధర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, మాట్లా శ్రీనివాస్, సత్యం వంశరాజ్, ఎరగుండ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, వీర్ల బుజంగం, నాయకం భాస్కర్, నంగునూరి అశోక్, పొలాస కిరణ్, సోమేశ్ చారీ, రాజు యాదవ్, కోయడ రాజు యాదవ్, కాలేషా, చాకలి జనార్దన్, శ్రీనివాస్, నర్సిములు, అండాలు, మరియు కాలనీ వాసులు తదితరులు పాలుగోన్నారు.

# భైరవుని చెరువు వద్ద ఘనంగా స్వచ్ఛభారత్

**చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన బీజేపీ శ్రేణులు**
**రూ. 5 కోట్ల నిధులతో చెరువు అభివృద్ధి పనులు ప్రారంభించాలని డిమాండ్**







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2, (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి ఆదేశాలతో 274వ డివిజన్ పరిధిలోని భైరవుని చెరువు ప్రాంగణంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, స్థానికులు కలిసి చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని స్వయంగా తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. చెరువులోకి మురుగునీరు చేరడానికి కారణమవుతున్న డ్రైనేజ్ పైప్‌లైన్ లీకేజీలను అధికారులు వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. భైరవుని చెరువు అభివృద్ధి, సుందరీకరణ కోసం గతంలో కేటాయించిన రూ. 5 కోట్ల నిధులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని కోరారు. నిర్లక్ష్యం వీడి చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, ప్రగతి నగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, జిల్లా నాయకుడు వెంకట సుబ్బారావు, కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస లేఅవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రణవీర్, డివిజన్ నాయకులు శివ గణేష్, రమేష్, సత్యనారాయణ, జమదగ్ని, జనార్దన్, శివకాంత్, శ్రీకాంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం గాంధీజీ కల

**బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):**గ్రామ స్వరాజ్యం గాంధీజీ కలని నేడు బిజెపి ప్రభుత్వం స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా కలను సాకారం చేస్తూ గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి. గాంధీ జయంతి కేతనకొండ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో మొక్కలను నాటారు, శివ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాము, సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్ముని స్ఫూర్తిని కొనసాగిద్దాం

**కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):**అహింసా,శాంతి సందేశం అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. గాంధీ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం లో వేడుకలు నిర్వహించారు. రింగ్ సెంటర్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస, శాంతి తో ఏదైనా సాధించవచ్చుని నాడు గాంధీజీ నిరూపించారన్నారు. గ్రామాల అభివృద్ధి ఆయన కలాని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో గాంధీ విగ్రహం పునఃప్రారంభం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్**
**గాంధీ జయంతి సందర్భంగా గొంటి సాయినాథ్ సొంత నిధులతో అంబేద్కర్ నగర్‌లో నూతన విగ్రహం ఏర్పాటు**



**హైదరాబాద్, అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గాంధీ జయంతి సందర్భంగా శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని అంబేద్కర్ నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని పునఃప్రారంభించారు. 1973 నుంచి అక్కడ ఉన్న గాంధీ విగ్రహం పాతబడటంతో, దాని స్థానంలో గొంటి సాయినాథ్ తన సొంత నిధులతో నూతన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ నూతన విగ్రహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ అహింస, సత్యాగ్రహం, శాంతి సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ అబ్దుల్ మజీద్, బస్తీ ప్రెసిడెంట్ జైరామ్ , గోంటి విక్రమ్ యాదవ్, ఓబీసీ డిపార్ట్‌మెంట్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ జిహెచ్ఎంసి ఇన్‌చార్జ్, కొమ్ము బాబు, శ్రీకిరణ్ యాదవ్, మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గుడివాడలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు..

● గాంధీ, శాస్త్రి ఆశయాలే స్ఫూర్తిగా ప్రజాసేవలో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే రాము














**గుడివాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలు గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎస్ డబ్ల్యు సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, వారు చూపిన విలువలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ సత్యం, అహింస, సేవాభావం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తే.. లాల్ బహదూర్ శాస్త్రి క్రమశిక్షణ, నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి నాయకులు అంగడాల సతీష్, పట్టణ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మజ్జాడ నాగరాజు, బొంబాయి శ్రీను, లింగం ప్రసాద్, వసంతవాడ దుర్గారావు, రామిదేని వేణుబాబు, గోకవరపు సునీల్, యార్లగడ్డ సుధారాణి, దేవరపల్లి కోటి, కొడాలి రామరాజు, చిరంజీవి రెడ్డి, వేసపోగు ఇమ్మానుయేలు, ఆరేపల్లి పాండు, కంచర్ల సుధాకర్, చీకటి శేషగిరిరావు, అట్లూరి స్వరూప్, మార్క్ రాజ్, జవనపుడి నిరంజన్, ఆదినారాయణ, కొలుసు సతీష్, బలసాని భవాని, ముక్కపాటి సూర్యం, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు..** స్థానిక గాంధీ మండపంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ.. గాంధీ, శాస్త్రి ఆశయాలతో ప్రజలందరూ ముందుకు సాగాలని, దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి గొప్పదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిల్లి మురళి, 1వ పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్, యువమోర్చా అధ్యక్షులు ఫణి, సీనియర్ నాయకులు వలపర్ల వెంకటేశ్వరరావు, లింగం చిట్టిబాబు, గుప్తా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ మున్సిపాలిటీలో ఘనంగా గాంధీ జయంతి..** స్థానిక గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస మార్గం అందరికీ ఆదర్శమని, స్వచ్ఛ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీర్ సతీష్ చంద్ర, ఏసుబాబుతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**బాపూజీకి స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నివాళి..** స్థానిక ఏలూరు రోడ్ గాంధీ బొమ్మ వద్ద స్పోర్ట్స్ అండ్ జనరల్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు, లింగం చిట్టిబాబు ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి నూలు దండలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ప్రబోధించిన మానవతా విలువలు అంతర్జాతీయంగా రోజురోజుకూ గౌరవించబడుతున్నాయని, ప్రధాని మోదీ ప్రబోధించిన స్వచ్ఛభారత్ ను ఆచరిస్తూ ఆయన బాటలో నడుస్తున్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బాపూజీ ప్రజాసమితి పూర్వాధ్యక్షులు డిఆర్బీ ప్రసాద్, లంకపల్లి లాజర్, పల్లపు అనిల్ కుమార్, కొత్త మురళీకృష్ణారావు, గుత్తా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రాజకీయాలపై సునీల్ సంచలన వ్యాఖ్యలు..** స్థానిక ఏలూరు రోడ్ లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఉపాధ్యక్షులు గోకవరపు సునీల్ పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఒక తండ్రికి ఇద్దరు కొడుకుల ఉదాహరణ చెబుతూ, చెడు మార్గంలో వెళ్లిన నాయకుడు ప్రజాదరణ కోల్పోయాడని, తండ్రి మాట విని విదేశాల నుంచి వచ్చి సేవ చేస్తున్న నాయకుడినే ప్రజలు 53 వేల మెజారిటీతో గెలిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహనరావు, ఆర్యవైశ్య సంఘ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జై జవాన్.. జై కిసాన్ స్ఫూర్తితో.. శాస్త్రి జయంతి వేడుకలు..** భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని గుడివాడ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై జవాన్ – జై కిసాన్ నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన శాస్త్రి ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వికృతి పోతురాజు, పానేశ్వరరావు, శ్రీకాంత్, పాతూరి నాని తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు..** తారకరామా వాకర్స్ క్లబ్, తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ కొత్త మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ 157వ, లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తారకరామా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ, తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణిల ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ, శాస్త్రీజీ అడుగుజాడల్లో నడవడమే వారికి నిజమైన నివాళని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో దండమూడి సీతారామస్వామి, కొల్లాబత్తుల రామకృష్ణ, మెరుగుమాల బ్రహ్మయ్య, సయ్యద్ మహబూబ్ ఆలీ, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో..** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గుడివాడ గాంధీ మండపంలో ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకట నాగబాబు, లంకపల్లి లాజరు, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, పుట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ బాటలో మెప్మా ఆర్పీల పోస్ట్ కార్డు ఉద్యమం




**గుడివాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా 123 యుఎల్బిలలో పనిచేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి.లు) తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న శాంతియుతంగా పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. "ఒక్క ఆర్పి – ఒక పోస్ట్ కార్డు... 123 యుఎల్బిలు – ఒకే విజ్ఞప్తి..." అనే నినాదంతో గాంధీజీ చూపిన శాంతియుత, ప్రజాస్వామ్య మార్గంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్పిలు తమ ప్రధాన డిమాండ్లను వెల్లడించారు : 1) సమాన పనికి సమాన వేతనం 2) హెచ్ఆర్ పాలసీ అమలు మరియు ఉద్యోగ భద్రత 3) యాప్స్ –ఓటిపి సమస్యలకు పరిష్కారం 4) అదనపు పనిభారం తగ్గించడం 5) జీతాలు సకాలంలో అందేలా చర్యలు ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయ డంలో తాము కీలకంగా పనిచేస్తున్నామని, తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు దీవెన, కార్యదర్శి పద్మ, సెక్రటరీ రాణి, శైలజ, ఆదిలక్ష్మి, నిర్మల, ధనలక్ష్మి, ఉష, రమ్య, గీత, హేమలత తదితర ఆర్పిలు పాల్గొన్నారు.

## చేవేంద్ర పి హెచ్ సి వైద్యుడికి ప్రశంసా పత్రం



**పెడన,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** పెడన మండలం చేవేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వైద్యునికి ప్రశంసా పత్రం లభించింది. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర పథకంలో సమర్థవంతంగా పనిచేసినందుకు గాను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమక్షంలో జిల్లా వైద్యాధికారి ఈ పురస్కారాన్ని అందజేశారు.

## వీడియో ప్రదర్శనతో చట్టాలపై చైతన్యం



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంపాపురం గ్రామంలో ఉన్న విన్స్టేట్ ఇండస్ట్రీస్‌లో ఎస్ఐ సత్యం సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బందికి వీడియో ప్రదర్శన ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కొత్త క్రిమినల్ చట్టాల్లోని ముఖ్యమైన అంశాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయడం, పని ప్రదేశాల్లో మహిళల భద్రత, మహిళలపై వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి ఎస్ఐ సత్యం సురేష్ వివరించారు. సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 112 సేవలను వినియోగించుకోవాలని, ఏదైనా నేరం జరిగినా లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఎస్ఐ తెలిపారు.

## సత్యం, అహింస మార్గంలో గాంధీజీ అడుగుజాడలు ఆదర్శనీయం

● ఠాగూర్ గ్రంథాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**విజయవాడ, అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిని కే రమాదేవి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి, ప్రేమ, సహనం అనే విలువలను తన జీవితంలో ఆచరించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, అహింసా మార్గంలో స్వాతంత్ర్య సాధనకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశ అభివృద్ధిలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. గాంధీజీ జీవిత చరిత్ర, ఆయన ఆలోచనలు, స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన పుస్తకాలను విద్యార్థులు చదవడం ద్వారా ఆయన ఆశయాలను తెలుసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు గాంధీజీ వేషధారణలో మరియు భారతమాత ,ఝాన్సీ లక్ష్మీబాయి, లాల్ బహదూర్ శాస్త్రి వేషధారణలో వచ్చి



అందరిని అబ్బురపరిచారు. అందరికీ గ్రంథాలయాలు కానీ రమాదేవి బహుమతులు అందజేశారు. ఉమా మరియు మిధుల –గాంధీ గారి వేషధారణ. వేదాన్షి–ఝాన్సీ లక్ష్మీబాయి దేవాన్షి–భారతమాత అర్హాన్–యంగ్ గాంధీ మృదుల–లాల్ బహదూర్ శాస్త్రి వేషధారణతో అందర్నీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి



**తిరువూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తిరువూరులో అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇవ్వగా, వైఎస్సార్‌సీపీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొలగించిన 13 కోట్ల ఓట్లను వెంటనే ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఆయన రాజీనామా చేయాలని, లేకపోతే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్రలతో అడ్డుకుంటున్నారు: జ్యోతుల నవీన్ కుమార్

**కాకినాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకూడదనే కుట్రతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ధ్వజమెత్తారు. బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నెం.105, 1065 జారీ చేస్తే.. వెంటనే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నది ఆ పార్టీ నేతలేనని ఆయన మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ఎన్నికలు జరగకూడదని,ఒకవేళ జరిగినా బీసీలకు రిజర్వేషన్ దక్కకూడదనే కుట్రతోనే వాళ్లు ఇలా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల ఏకంగా 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని, ఇప్పుడు కూడా వారికి ఆ పదవులు రాకూడదన్న కుట్రతోనే సిగ్గులేకుండా కోర్టుకు వెళ్లి మరీ అడ్డుకుంటున్నారని విమర్శించారు. బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తే ఎక్కడ వారి రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందో అన్న భయంతోనే



న్యాయస్థానంలో పిటిషన్లు వేసి అడ్డుపడుతున్నారని, ఇది బీసీలకు చేస్తున్న తీరని ద్రోహమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు అవకాశాలు,రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే అజెండాతోనే వారు ఈ విధంగా అడ్డుతగులుతున్నారని దుయ్యబట్టారు. ఒకపక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు అహర్నిశలు కృషి చేస్తుంటే, గొడ్డలి పార్టీ నేతలు మాత్రం ఇలా కుట్రలు చేస్తూ అడ్డుపడుతున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడాలనే కుట్రతోనే ఇలా అడ్డుకునే నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**ఎంతమంది అడ్డుకున్నా వెనక్కి తగ్గేది లేదు..** ప్రత్యర్థులు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా.. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పం నెరవేరే వరకు పోరాడుతామన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం తాము ఇచ్చిన మాటపై ఎక్కడా వెనక్కి తగ్గబోమని తేల్చి చెప్పారు. నాలుగు దశాబ్దాల క్రితమే 1987లో 20%, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర తమదని, బీసీల రాజకీయ సాధికారత అనేది టీడీపీ డీఎన్ఏ లోనే ఉందని నవీన్ కుమార్ ఉద్ఘాటించారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

● భారత ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలి ● కలెక్టరేట్ వద్ద వామపక్షాల ధర్నా ● సంఘీభావం తెలిపిన ఇండియా కూటమి పార్టీలు, అంబేడ్కర్ ఉద్యమ సంఘాలు

**కాకినాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, సిపిఐ (ఎంఎల్) జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్. నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వి. రాజుబాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, ఆర్ .పి.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు తోకల వరదరాజన్ సాంచీ, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు తదితరులు మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం స్వతంత్రంగా నడవాల్సిన ఎన్నికల వ్యవస్థ కేంద్ర బిజెపి తోకగా మారిపోవడం చాలా ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ నియామకంలోనే ప్రముఖ పాత్ర పోషించాల్సిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో మంత్రి మండలి సభ్యుని చేరుస్తూ పార్లమెంటులో చట్టం చేయడంతోనే ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం కావడం ప్రారంభమైందన్నారు. ముగ్గురు సభ్యులు కలిగిన ఎన్నికల కమిషన్ లో ఇద్దరు సభ్యులు 14 సార్లు భిన్నాభిప్రాయం తెలియజేసిన జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ



చేస్తుందని విమర్శించారు. ఈసీఐ నెట్ పేరుతో నియోజకవర్గ ఎన్నికల అధికారుల అధికారాన్ని పూర్తిగా బుట్ట దాఖలా చేశారని ఎద్దేవా చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేర్కొంటున్న భారతదేశంలో ఇటీవల తొలగించిన ఓటర్ల సంఖ్య చాలా దేశాల జనాభా కంటే ఎక్కువగా ఉందన్నారు. భారతదేశంలో పాలకులు విఫలమైనప్పుడు ప్రజలు ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే ఉద్యమ చరిత్ర మనదేశంలో ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చాలా అవసరమని , ఈ ఉద్యమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొనాలని కోరుతున్నామన్నారు. ప్రధాని ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని, "సర్" ప్రక్రియను తక్షణ నిలిపివేయాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, భారత్ ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. నేటి నుండి నవంబర్ 1 వరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరగబోతున్న ఆందోళనలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ యునైటెడ్ ఫోరం నాయకులు ఎం. కృష్ణమూర్తి,భయ్యా విజయ్ కుమార్, ప్రముఖ న్యాయవాది సుధీర్, ప్రగతి శీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకురాలు ఆర్. దుర్గా దేవి, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు తాళ్ళూరి రాజు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని రక్షించుకోవాలంటే ఆర్ఎస్ఎస్ నడిపిస్తున్న బిజెపి పాలనకు ప్రజలంతా చరమగీతం పాడాలన్నారు. ఈవిఎం స్థానంలో మరలా బ్యాలెట్ ద్వారా ఎన్నికల ప్రక్రియ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తోకల ప్రసాద్, సత్యనారాయణ, లిబరేషన్ నాయకులు గొడుగు సత్యనారాయణ, నాగమణి, కె. సత్యనారాయణ , కమలాకర్, జె. రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణ మోహన్, నరాల శివ, కాంగ్రెస్ నాయకులు కాపు నాయుడు, ప్రకాశరావు, ఎ.ఐ.ఎఫ్.టి.యు. నాయకులు కుంచే అంజిబాబు, సత్యం, రైతు కూలీ సంఘం నాయకులు రాయుడు గోవిందా, తిరుమలశెట్టి వెంకటరమణ, ప్రభాకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె యస్ శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి, నగర కన్వీనర్ పలివెల వీరబాబు, రూరల్ కన్వీనర్ టి. నాగేశ్వరరావు, పెద్దాపురం కన్వీనర్ డి. క్రాంతి కుమార్ లతో పాటు కె. వీరబాబు, చంద్రమళ్ళ పద్మ, సిహెచ్.అజయ్, టి. రాజా, మేడిశెట్టి వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, కె. సింహాచలం, యు. సత్యనారాయణ తదితరులు పాల్గొంటున్నారు.

# అమ్మవారి దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి..

**● 75వ సంవత్సర ఉత్సవాల సందర్భంగా మైసూరును తలదన్నేలా ఉత్సవాలు జరగాలి..**

**● అవసరమైన నిధులను నేనే సమకూరుస్తాను -- మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు/ఏలూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణానికి, జిల్లాకు, రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన కోట మహిషాసుర మర్ధని అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు అన్నారు. నూజివీడు పట్టణంలోని పైడి అప్పారావు కళ్యాణ మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా జరిగే అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కమిటీ సభ్యులందరూ సమన్వయంతో, సమిష్టిగా కృషి చేసి మైసూరు అమ్మవారి ఉత్సవాలను తలదన్నేలా ఉత్సవాలు జరగాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా, ఏలూరు జిల్లా, రాష్ట్రం నలుమూలలా అమ్మవారి ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని చాటి చెప్పేలా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు అన్నారు.

**మంత్రి హామీ:** ఉత్సవాలకు అవసరమైన ఖర్చులో కొంత మేర శ్రీ కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3 లక్షలు, తన స్నేహితుల ద్వారా రూ.4 లక్షలు అందజేస్తానని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు హామీ ఇచ్చారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించి, దేశంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా అమ్మవారి ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఉత్సవాలకు అవసరమైతే రూ.5 కోట్లు అయినా ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేలా ప్రయత్నం చేస్తానని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలుగు సినీ ప్రముఖులైన అక్కినేని నాగార్జున గారు, చిరంజీవి గారు, వెంకటేష్ గారు వంటి ప్రముఖులను నూజివీడు ఉత్సవాలకు తీసుకొచ్చి ఘనంగా సత్కరించి, రంగరంగ వైభవంగా అమ్మవారి సంబరాలను నిర్వహించాలని మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం - మైలవరం ఏసీపి రామచంద్రరావు

**● రిగ్ బ్లాస్టింగ్ వల్ల భవనాలు దెబ్బతింటున్నా యని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు...**

**● మైలవరం ఏసీపీ కార్యాలయంలో రాతి క్వారీల యజమానులతో సమావేశమైన ఏ సీ పి**







**మైలవరం,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** రాతి క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం ఏసీపి పి.రామచంద్రరావు క్వారీల యజమానులను హెచ్చరించారు. రిగ్ బ్లాస్టింగ్, పేలుడు పదార్థాల రవాణా, సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రతపై మైలవరం పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు, జి.కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్ లతో కలిసి ఏసీపీ రామచంద్రరావు క్వారీల యజమానులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిసిపి రూరల్ లక్ష్మీనారాయణ, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మైలవరం ఏసీపీ పి.రామ చంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో క్వారీ నిర్వాహకులు, మ్యాగజైన్ సిబ్బంది మరియు అధీకృత షార్ట్ ఫైరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రామచంద్రరావు క్వారీల యజమానులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా బ్లాస్టింగ్ నిర్వహించే సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు , పేలుడు పదార్థాల రవాణా, అధీకృత షార్ట్ ఫైరర్లు మరియు మైన్ మేట్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే బ్లాస్టింగ్ సమయంలో స్థానిక గ్రామస్తులను, కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం గురించి వివరంగా తెలియజేశారు. అనుమతులు లేని రిగ్ బ్లాస్టింగ్ వల్ల భవనాలు దెబ్బతింటున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదు అందుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేలుడు పదార్థాలను రవాణా చేసే సమయంలో అనుమతించబడిన మార్గాల్లోనే, నిర్దేశిత జాగ్రత్తలతో తరలించాలని సూచించారు. బ్లాస్టింగ్‌కు ముందు సమీప గ్రామస్తులను, కార్మికులను అప్రమత్తం చేసేందుకు ప్రతి క్వారీలో సైరన్ మోగించాలని, క్వారీలో యజమానులు తప్పనిసరిగా సైరన్ లు కొనుగోలు చేసి వినియో గించాలని సూచించారు. బ్లాస్టింగ్‌కు ముందు సైరన్ మోగించిన తర్వాతే, స్థానికులను సురక్షిత దూరానికి తరలించి బ్లాస్టింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:** ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి కూడా క్వారీ యజమానులకు,సిబ్బంది కి అవగాహన కల్పించారు. ఓటీపీ ఫ్రాడ్స్, టాస్క్ ఆధారిత సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సైబర్ మోసం జరిగినా వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని సూచించారు. రోడ్డు భద్రత గురించి కూడా వివరిస్తూ, క్వారీ వాహనాలు, లారీలు నడిపే డ్రైవర్లు హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, అతివేగంగా వాహనాలు నడపరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. క్వారీ నిర్వాహకులు, మ్యాగజైన్ సిబ్బంది, అధీకృత షార్ట్ ఫైరర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్వర్ తొలగించాలి

**---సిపిఐ నీలకంఠేశ్వర యాదవ్ డిమాండ్**

**రాజాం,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేశ్వర్ నుతక్షణమే తొలగించాలని సిపిఐ రాజాం నియోజకవర్గ కార్యదర్శి , జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ డిమాండ్ చేశారు . శుక్రవారంపట్టణంలో గాంధీ వీధిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్వర్ ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలో 13 కోట్లు మంది ఓటర్లను తీసేయడం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో ఇలా ఓట్లు తీసేయడం సరికాదన్నారు. అక్షర దోషాలు పేరుతో ఓటర్లను తొలగించడం అన్యాయమన్నారు. మోదీ,అమిత్ షా కనుసన్నలలో ఎన్నికల అధికారి వ్యవహరించార న్నారు. గతంలో సుప్రీం కోర్టు జడ్జితో కూడిన కమిటి ఉండేది మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కమిటీ తో సంబంధం లేకుండా ఎన్నికల కమిషనర్ ను నియమిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి చర్యలు సరికాదన్నారు. ఇతర ఎన్నికల అధికారులను పక్కన పెట్టి ఏక పక్షంగా జ్ఞానేశ్వర్ నిర్ణయాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జ్ఞానేశ్వర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. మరో వైపు రాష్ట్రంలో 32 లక్షలు ఓట్లు తీసేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల కమీషనర్ కి మద్దతుగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమశీ లో సిపిఐ నాయకులు సింగారపు కనకరాజు, నెయ్యల ప్రకాష్ , సూర్యనారాయణతదితరులు పాల్గొన్నారు.




# సి.వై.ఎఫ్ డైరెక్టర్ మూర్తి రాజు సేవకు గుర్తింపుగానే 'గ్లోబల్ బ్రాండ్ అవార్డ్' - మంత్రి సుభాష్



**కాకినాడ,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా యువతను సన్మార్గంలో నడిపించేందుకు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించిందనీ, గత 29 ఏళ్లుగా సి.వై.ఎఫ్ వ్యవస్థాపకులు రెవ. డా.బి.హెచ్.వి మూర్తిరాజుకు చేసిన సేవకు ప్రతిఫలంగానే ప్రతిష్టాత్మకమైన 'గ్లోబల్ బ్రాండ్ అవార్డ్--2026', వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారన్నారు. సోమవారం సి.వై.ఎఫ్ డైరెక్టర్ మూర్తిరాజు బృందం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్వారా 29వ సి.వై.ఎఫ్ అంతర్జాతీయ యువజన మహోత్సవాలు"క్లిక్ అండ్ కమిట్ ' పోస్టర్ విడుదల చేసి అక్టోబర్ 18నుండి 20వరకూ జరిగే కార్యక్రమాన్ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సి.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ మాసా సుదీర్ సన్నీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సునీల్, మచ్చా బుజ్జి బాబు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉత్సవం సేవా సంకల్ప కార్యక్రమం



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రజనీ జ్వాలా ఆధ్వర్యంలో శుక్రవారం పెనుగంచిప్రోలు అంగన్వాడి కేంద్రం. 1 నందు పోషణ మాస ఉత్సవంలో భాగంగా అంగన్వాడీ ఉత్సవం సేవా సంకల్ప కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలకు అంగన్వాడీలో ఇచ్చే పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది 7నుండి 3 సంవత్సరాలు పిల్లలు తల్లులకు బాలామృతం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది ఆకుకూరలు ములగాకు రాగి జావా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని లబ్ధిదారులకు వివరించడం జరిగింది. ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సభలో పాల్గొని గాంధీ గారు చేసిన త్యాగానికి వారికి నివాళులర్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తల్లులు అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు...

# యాదవ మహా ధర్నా..

**● అక్టోబర్ 4న "ఛలో మంగళగిరి" ● ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్**



**గుంటూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఛలో మంగళగిరి యాదవ మహా ధర్నా కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న యాదవ సోదరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి అవసరాలను మరియు యాదవ జాతి పై జరుగుతున్న దాడులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ఈ మహా ధర్నా ముఖ్య ఉద్దేశం అన్నారు. యాదవ జాతికి యాదవ కుటుంబ సభ్యులకు అండగా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఉంటుందనే భరోసా ఇవ్వటమే మన యాదవ సంఘం లక్ష్యం. అందులో భాగంగా యాదవ జాతిని అవహేళనగా మాట్లాడిన, గొల్ల కాపరులపై దాడి చేసిన సహించేది లేదు. వివిధ గ్రామాలలో యాదవ కుటుంబ సభ్యులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. యాదవ కుటుంబ సభ్యుల ఆస్తులను కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ కు 6 వేల కోట్ల నిధుల, రాజధాని ప్రాంతంలో 10 ఎకరాల భూమిలో 100 కోట్లతో యాదవ భవనం, యాదవ విద్యార్థుల కొరకు హాస్టల్ వసతి గృహ నిర్మాణం, ఆవులు, గేదెలు,మేకల కొనుగోలు కోసం హామీ లేని సబ్సిడీ రుణాలు డిమాండ్ చేస్తూ మన యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీ ఆదివారం అమరావతి రాజధాని ప్రాంతం మంగళగిరిలో జరిగే యాదవ మహా ధర్నా కార్యక్రమంలో వేలాది మంది యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని ధర్నాను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ప్రతి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం కమిటీలు, ప్రతి మండలంలో కనీసం 200 మంది తో కమిటీలు వేసి, యాదవ సంఘం నిర్మాణం బలంగా చేయాలని ఆకాంక్షించారు. మండలశీలో నివసిస్తున్న యాదవ కుటుంబ సభ్యుల సమస్యల పై పోరాటం చేయుటకు మేము చేస్తున్న ఈ ప్రయత్నంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యాదవ జాతి సమస్యలపై పోరాటం చేయటానికి ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# ఎన్నికల సంఘం స్వతంత్ర ను కాపాడాలి

**ఎస్ఐఆర్ ప్రక్రియ ను నిలిపివేయాలి -- సీపీఐ - సిపిఎం...**



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి. వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పిలుపు మేరకు పెనుగంచిప్రోలు ఏఐటీయు(సి), - సీఐటీయూ మండల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం కర్ల లింగయ్య కళాభవన్ ( సీపీఐ కార్యాలయం ) వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు వలంకొండ బ్రాహ్మం, సి ఐ టీ యు మండల నాయకులు దార నాగేశ్వర రావు, మాట్లాడుతూ ఎన్నికల సంఘం స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుంచి అన్యాయంగా తొలగింపునకు గురైన వారందరి ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే విధంగా దాని పనితీరును పునరుద్ధరించాలని అన్నారు. అలాగే ఎన్నికల కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం ఉన్న వ్యవస్థను రద్దు చేసి, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ఎంపిక కమిటీ ఆధారిత నియామక వ్యవస్థను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని, ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు ప్రజాస్వామ్యవాదులందరూ ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జిల్లేపల్లి జిన్నా, కటారపు కన్నయ్య, చంద్రకంటి శ్రీనివాసరరావు, సిపిఎం మండల అధ్యక్షులు గురవయ్య, తురక కొండలు,దన్నమ్మ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం గళమెత్తిన పాత్రికేయులు



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రాజశేఖర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల నేషనల్ డిమాండ్స్ డే సందర్భంగా రాజశేఖర్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలానికి చెందిన పాత్రికేయులు శుక్రవారం బాపులపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. పాత్రికేయులకు ప్రమాద బీమా అమలు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన వేజ్ బోర్డును అమలు చేయడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలో పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బాపులపాడు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, పల్లెపు అంకబాబు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కాలి కిరణ్, ధారావతు రాజగోపాల్, నూకల శ్రీకాంత్, రెడ్డి రఘుబాబు, దాసరి చెంచు కృష్ణ, కొమ్మూరి పవన్ కుమార్, రెడ్డి రవిబాబు, నల్లగంచు శ్రీరామకృష్ణ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిమెట్ల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ ఫోటో కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వై సి పి నేత ఊట్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాంధీ కలల్ని స్వరాజ్యంగా తీర్చిదిద్దిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు, అలాంటి అలాంటి స్వరాజ్యం మళ్లీ రావాలి అంటే జగన్మోహన్ రెడ్డి రావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బత్తుల రామారావు ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చేని రాంబాబు మాజీ ఆర్ బి కే చైర్మన్ చుంచు వెంకట బెనర్జీ. నియోజకవర్గ ట్రేడింగ్ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు రవి వాలంటరీ విభాగం జిల్లా నాయకులు ఇంటూరి వెంకట్. బొజ్జ సాయి చేని మహేష్ నాగేంద్రరావు నందిగం నరేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు..

# తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు!



**తిరువూరు,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** సత్యం.. అహింస.. శాంతి మార్గాలే గాంధీజీ చూపిన బాట -- ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎస్ఐలు వై.వి. శాతకర్ణి, టి. గౌరేశ్వరి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత ఆశయాలను స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో స్వాతంత్ర్య పోరాటానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొందిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని జాతిపితకు ఘనంగా నివాళులర్పించారు.

# పల్లె పండుగ 3.0 కార్యక్రమం పల్లెలకు కొత్త వెలుగులు






**విస్సన్నపేట,అక్టోబర్ 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పలు గ్రామాలలో పల్లె పండుగ 3.శీ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు పలు రహదారుల శంకుస్థాపనలతో పల్లెలకు కొత్త శోభను తీసుకువచ్చారు. రెండు కోట్ల యాభై లక్షల నిధులతో 11 సీసీ రోడ్ల ఏర్పాటు చేసేందుకు మండలంలో పలు సిసి రోడ్ల శంకుస్థాపనలతో పాటు పద్మశాలి వీధి, కుమ్మర్ల బజార్ నందు సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బాల్య వివాహాలు నిషేధించాలని క్రమశిక్షణతో చదువుకొని చదువుకున్న విద్యాలయాలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు మంచి పేరు తేవాలన్నారు. ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి ఎస్ ఐ అర్జునరాజు డి ఇ లక్ష్మణరావు నాలుగవ మాజీ వార్డ్ మెంబర్ దంపతులు మురుగుల గౌరీ ప్రసాదులు మండలంలో టిడిపి పెద్దలు పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ మాయలో పడవద్దు అని సెల్ ఫోన్ లో ఉన్న ప్రతి యాప్ ను వినియోగించవద్దని ఫోన్లు ద్వారా బ్యాంకుల పేర్లు చెప్పి ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుందని ఓటీపీ నెంబర్ చెప్పమని అడిగే వారి మాటలను వినవద్దని వీటితోపాటు త్రిశూల్ వ్యూహం మరియు మత్తు పదార్థాల నియంత్రణ గురించి ఎస్ఐ అర్జున రాజు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలపై వచ్చే నష్టాల గురించి అధికారులందరూ మాట్లాడారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188